


# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక

గురువారం 5-06-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 61 రూ॥ 6.00




21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలంగాణ గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444






మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 5-06-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 61 రూ॥ 6.00




## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

- ప్రతి నిమిషం దాడులపై ఆరా తీసారు
- మీడియాకు వెలడించిన మంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ

12 లో

## ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటా

ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లలో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నా

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ



**ఖమ్మం జిల్లా,నేటిధాత్రి:**
ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. ఇవాళ(బుధవారం) ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు



- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు
- కేబినేట్ భేటీలో మంత్రులతో సీఎం చంద్రబాబు

**అమరావతి,నేటిధాత్రి:**
ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం

9 లో

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన



- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత

**జోగులాంబ గద్వాల ,నేటిధాత్రి:**
ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి

12 లో

## కవిత లేఖ వెనక కేసీఆర్ వ్యూహం

### అటెన్షన్ డైవర్ట్ చేయడానికే అన్న కొండా

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా



విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్–బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టు–కుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.

## పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం



నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సీఎం

**అమరావతి,నేటిధాత్రి:**
యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్

9 లో

## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన లేఖ రాజకీయ డ్రామా మాత్రమేనని, దీని వెనుక అసలు స్కెచ్‌ను మాజీ సీఎం కేసీఆరే తయారుచేశారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ డ్రామా ద్వారా కవిత మీడియా దృష్టిని ఆకర్షించగలిగిందని, హెడ్‌లైన్లలో నిలవడమే లక్ష్యంగా ఇది సాగించబడిందని వ్యాఖ్యానించారు. కవిత తన ఉద్దేశాన్ని సాధించగలిగింది. బీఆర్ఎస్ ప్రజాదరణ కోల్పోతుండటంతో దృష్టి మళ్లించేందుకు ఇది వ్యూహాత్మకంగా తయారుచేసిన స్క్రిప్టు అని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ డ్రామా. కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే ఈ స్కెచ్‌లన్నీ జరుగుతున్నాయని కొండా తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయాల్లో ప్రొఫెషనల్. అవసరమైతే కాళ్లు పట్టుకుంటారు, లేకపోతే జుట్టు పట్టి తన్నేస్తారు. ఇదే వారి రాజకీయం, అని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్–బీజేపీ కలయికపై వస్తున్న ఊహాగానాలను కొండా ఖండించారు. 'కేసీఆర్ కుటుంబ సభ్యులు బీజేపీ వద్దకు వస్తే గేట్ వద్దే తన్ని తరిమేస్తాం,' అని మండిపడ్డారు. రాజకీయాల్లో సమీకరణాలు మారినా కొన్ని విలువలు మారవని స్పష్టం చేశారు. కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో సె–టైర్లు వేసిన కొండా.. 'కేసీఆర్‌కు కుటుంబమే ప్రథమం, పార్టీ రెండవది, తెలంగాణ చివరిది,' అని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల సందర్భాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ అప్పుడే పొత్తు పెట్టు–కుందని ఆరోపించారు. మేమైతే కవితను అరెస్ట్ చేశాం. మరి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎవరినైనా అరెస్ట్ చేశాయా అని సూటిగా ప్రశ్నించారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా



### ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు–చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు– చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా

12 లో

## విద్యుత్ శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి



- విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తన
- గుల్జార్ హౌజ్ మృతుల కుటుంబం పట్ల దురుసుతనం
- చర్యలు తీసుకోవాలంటూ సీఎంకు రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం

12 లో

## విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

- అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది
- ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి,నేటిధాత్రి:**
2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా

9 లో

## తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు మా పోరాటం ఆగదు



ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

- కమిషన్ పై మాకు నమ్మకం ఉన్నది... కానీ కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి విశ్వాసము లేదు
- కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కయ్యాయని స్పష్టమైంది
- కాళేశ్వరం లేకపోతే 35% తెలంగాణ భూభాగం ఎడారిగా మారే ప్రమాదం ఉంది
- తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమత్తులు చేపట్టాలి
- తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పొలాలకు నీళ్లు ఇవ్వాలి
- కాళేశ్వరం ప్రాజెక్టులో ఇప్పటికే 99% పనులు పూర్తయ్యాయి
- మిగతా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాను
- కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయి
- కాబట్టి జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని బిజెపిని డిమాండ్ చేస్తున్నాను
- ఎన్నికలు రాగానే కర్ణాటకలోని అపర భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చారు
- బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించాలని డిమాండ్
- బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి
- గోదావరి జలాలను పరిరక్షించుకోవడానికి తెలంగాణ జాగృతి నడుం బిగించింది

- రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు
- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు

12 లో

## ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు



- ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి
- పోలవరం –బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన
- ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం
- 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా
- సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.
- 248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే
- పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు
- వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి ,నేటిధాత్రి:**
ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు

10 లో



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



గురువారం 5-06-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 61 రూ॥ 6.00





# కుల రాజకీయ సాలెగూడులో దళపతి!!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## తమిళనాడులో కులం, పేదరికం ఒక విరోధాభాస

## పదిశాతం ఓట్లు సాధిస్తే డీఎంకే అధికారానికి ముప్పు

## విజయ్ వ్యూహాలు డీఎంకేను దెబ్బకొట్టే అవకాశం

## కులాల కుంపట్ల సెగ అంటని బీజేపీ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణలువేగంగా జరుగుతుండటం వర్తమాన పరిణామం. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది సినీతెరవేల్పు విజయ్ (దళపతి) కొత్తగా స్థాపించిన తమిజగ వెట్రి కజగం (టీవీకే). తమిళనాడులో ద్రవిడ రాజకీయాలే బలంగా వుంటాయన్న సంగతి అదరికీ తెలిసిందే. ఈ నేప థ్యంలో ద్రవిడ పార్టీలైన డీఎంకే, ఎఐడీఎంకెలను, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏవిధంగా ఎదుర్కొని నెట్టుకు రాగలుగుతుందన్నది ప్రధాన ప్రశ్న. అయితే దళపతి రాబోయే ఎన్నికలకోసం ఇ ప్పటినుంచే చాపకింద నీరులా తన వ్యూహాలను అమలుపరచడం మొదలుపెట్టారు. వచ్చే ఆగస్టునుంచి ఆయన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వృధాచలం నియోజకవర్గం నుంచి తన రాష్ట్ర పర్యటనను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పట్టలి మక్కల్ కచ్చి (పీఎంకే), దేశీయ ముర్పొక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) పార్టీల స్టాండ్ ఏవిధంగా వుండబోతున్నది కూడా ఆగస్టు నాటికి స్పష్టమయ్యే అవకాశముంది. ముఖ్యంగా పీఎంకేకు ఓబీసీవర్గమైన వన్నియార్లలో మంచి బలముంది. దివంగత సినీ హీరో విజయకాంత్ నెలకొల్పిన డీఎండీకేకు కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో గట్టిపట్టును కొనసాగిస్తోంది. ప్రస్తుతం గ్రామీణ, సెమీ–అర్బన్ ప్రాంతాల్లోని దళిత, ఓబీసీ వర్గాల ఓట్లపై టీవీకే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తోంది.

### పీఎంకే, డీఎండీకేల అసంతృప్తి

ప్రస్తుతం డీఎండీకేకు నాయకత్వం వహిస్తున్న ప్రేమలత ఏఐడీఎంకే పట్ల తీవ్ర అసంతృప్తితో వున్నారు. సీట్ల కేటాయింపులో తమకిచ్చిన హామీని తుంగలో తొక్కారంటూ ఏఐడీఎంకే నాయకుడుపళనిస్వామిపై ఆగ్రహంతో వున్నారు.

ఇక పీఎంకే విషయానికి వస్తే దీని వ్యవస్థాపకుడు రామ్‌దాస్, ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా వున్న అంబుమని రామ్‌దాస్‌కు మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటోంది. రామ్‌దాస్, ఏఐడీఎంకేతో నేరుగా చర్చలు జరపాలని భావిస్తుంటే, అంబుమని రామ్‌దాస్ ప్రస్తుతం కేంద్రమంత్రిగా వున్న నేపథ్యంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇది వీరిద్దమధ్య నెలకొన్న విభేదాలకు కారణం. ఈ విభేదాలు పార్టీలో అసంతృప్తికి కారణమవుతున్నాయి. ఉత్తర తమిళనాడుకు చెందిన పది జిల్లాల్లో ఈ పార్టీ ప్రభావం అధికం. ఈ అసంతృప్తి వీరిని పీఎంకేవైపుకు మొగ్గు చూపేలా చేస్తే అప్పుడు ఒక్క ఏఐడీఎంకేకు మాత్రమే కాదు డీఎంకేకు కూడానష్టం కలిగించక మానదు. ఎట్లా అంటే డీఎంకే కూటమిలో వున్న విడుత్తలై చిరుత్తైగలల్ కచ్చి (వీసీకే)కు ఈ ప్రాంతంలో దళితుల్లో మంచి బలం వుంది. పైరెండు పార్టీల ప్రభావంతో ఈ ఓ ట్లు కూడా చీలి టీవీకే ఖాతాలోకి వెళ్లకూడదనేం లేదు. క్రైస్తవుడైన విజయ్, వచ్చే ఆగస్టులో వృ ధాచలం నుంచి ప్రారంభించే యాత్రలో వన్నియార్లు (ఓబీసీలు), దళితులు, మత్స్యకార్లు, క్రైస్తవ వర్గాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నారు. గతంలో వృధాచలం డీఎండీఏకేకు గట్టి పట్టున్న ప్రాంతం. డీఎండీకే, పీఎంకేలు ప్రస్తుతం ఏఐడీఎంకేతో జట్టుకట్టి వున్నాయి.

ప్రస్తుతం విజయ్ 'టీవీ'ని తన పార్టీ గుర్తుగా చేసుకునే అవకాశముంది. ఈనేపథ్యంలోనే 'టీవీ–కే'కు ఓటువేయండి నినాదంతో ముందుకెళ్లవచ్చు. అదీకాకుండా 'టీవీ' ప్రజలకు ఏవిధమైన కష్ట లేకుండా తేలిగ్గా గుర్తుండిపోతుంది కూడా. ప్రస్తుతం విజయ్ సభలకు పెద్ద సంఖ్యలో ప్రజలుహాజరవుతుండటాన్ని ఏవిధంగా తీసుకోవాలనేదానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీవీకేకు ఇది సానుకూల పరిణామమని కొందరు వాదిస్తుంటే, మరికొందరు అభిమానం వేరు ఇది ఓటుగా మారడం వేరని చెబుతున్నారు. విజయ్‌కాంత్ వంటి స్టార్ హీరో పెట్టిన పార్టీకే దిక్కులేదు, ఇప్పుడు విజయ్ పార్టీ కూడా ఇదేబాటలో పయనిస్తుందని అంచనాలు కట్టే నిరాశా వాదులుకూడా లేకపోలేదు. ఏతావాతా చెప్పొచ్చేదేమంటే విజయ్ తన ఛరిష్మాతో పదిశాతం ఓట్లు సాధించుకోగలిగితే డీఎంకే కొంప నిండా మునిగినట్టేనన్నది మాత్రం సుస్పష్టం.

### యువకుల్లో మద్దతు

వర్తమాన పరిస్థితి పరిశీలిస్తే దళపతికి యువకుల్లో, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల్లో, ప్రధానంగా మైనారిల్లో పట్టు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ఈ వర్గాలు సంప్రదాయికంగా డీఎంకే మద్దతు దార్లు. ఈ వర్గాలు దళపతిని కేవలం వెండితెరవేల్పుగా మాత్రమే కాదు, ఎంతోకొంత చేసిచూ పించే నాయకత్వ లక్షణాలు కలిగినవాడిగా పరిగణించడం మొదలైంది. మొదట్లో విజయ్ టీవీకేను స్థాపించిన తర్వాత, రాజకీయ పండితులు దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు టీవీ కే 5 నుంచి 6శాతం వరకు ఓట్లు సంపాదిస్తుందని అంచనాలు కడుతున్నారు. మరి గతంలో కమల్ పెట్టిన మక్కల్ నిధి మయమ్ (ఎంఎన్ఎం) 2021లో కేవలం 2.52శాతం ఓట్లు మాత్రమేసాధించింది. దీంతో పోలిస్తే టీవీకే చాలా ముందంజలో ఉన్నట్టే లెక్క! అంతేకాదు ఇతర పార్టీ లనుంచి 2–3శాతం ఓట్లు చీల్చగలడన్న అంచనాలు కూడా మొదలయ్యాయి. తాను సొంతంగా 5శాతం ఓట్లు సాధించే అవకాశమున్న నేపథ్యంలో ఇప్పటికి మొత్తంమీద చూసుకుంటే గరిష్టంగా 8శాతం ఓట్లు సాధించగలడన్నది తమిళనాడు రాజకీయాలను పరిశీలించే వారి అంచనా. అయితే విజయ్ 'వర్క్ ఫ్రం హెూం' రాజకీయాలు నడుపుతారన్న విమర్శకులు కూడా లేకపోలేదు. ఇదిలావుండగా ఎన్నికలు దగ్గరపడ్డే కొద్దీ ఈ అంచనాల్లో మార్పు కచ్చితంగా వుండి తీరుతుంది. ఎందుకంటే విజయ్ ప్రధానంగా దళితులు, ఆర్థికంగా అణగారిన వర్గాలు, శ్రామికులపై దృష్టి పెట్టి తన రాజకీయాన్ని నడుపుతున్నారు. ఇది ఓట్ల చీలికవల్ల సాధ్యమవుతుందని అనుకునేదాని కంటే, వివిధ వర్గాల ప్రజల ఆలోచనా శైలిలో వస్తున్న మార్పుల వల్ల అని చెప్పవచ్చు. మరి ఈ వర్గాలే డీఎంకేకు వెన్నెముకగా నిలుస్తున్నారు మరి!!

### కులరాజకీయాలు అధికం

తమిళనాడులో కులరాజకీయాల ప్రభావం ఎక్కువన సంగతి తెలిసిందే! కులాభిమానం, పేదరికం అనే రెండు అంశాలు విరోధాభాస వంటివి. ఎందుకంటే పేదలు అన్నివర్గాల్లో వున్నారు. కాకపోతే దళితుల్లో వీరి సంఖ్య అధికం. వన్నియార్లు, గౌండర్లు, థెవరాల వంటి ఓబీసీ కులాలవా రు, ఇప్పుడు విజయ్‌కు దళితులు పూర్తి అండగా నిలుస్తున్నారన్న అభిప్రాయంతో వున్నారు. ఈ ఓబీసీలకు, దళితులకు ఎంతమాత్రం పొసగదు. ఇప్పుడు పట్టల్ మక్కల్ కచ్చి (పీఎంకే)కు వన్నియార్లలో బలం వుంది. అదే విడుత్తలై ఛిరుత్తైగల్ కచ్చి (వీసీకే)కు దళితుల్లోని పరైయార్ వర్గం మద్దతుంది. మరి ఈ రెండు పార్టీలు డీఎంకే, ఏఐడీఎంకేలకు వ్యతిరేకం కానప్పటికీ, ఒకే కూటమిలో వుండటం సాధ్యంకాదు. ఇప్పుడు వెన్నియార్‌లు విజయ్‌కి అభిమానులుగా ఉన్నప్పటికీ, టీవీకేకు అత్యధికశాతం దళితుల మద్దతుండటంవల్ల, వారు పీఎంకేకు అనుకూలంగానే వుంటారుతప్ప దళపతివైపు మొగ్గు చూపరు.

### ఏఐడీఎంకే –బీజేపీ కూటమి భవితవ్యం?

ఈవిధంగా ఓబీసీ లెక్కలు సంక్లిష్టమయంగా వున్న నేపథ్యంలో ఏఐడీఎంకేబీజేపీ కూటమికి అను కూలంగా మారే అవకాశాలు ఎక్కువ. పశ్చిమ తమిళనాడులోని కొంగు వెల్లలార్ గౌండర్లు ఎప్పటికీ ఏఐడీఎంకేకు అనుకూలమే. ఎందుకంటే ఏఐడీఎంకే అధినేత ఎడప్పాడి పళనిస్వామి ఈ కులానికి చెందినవాడే! ఉత్తర తమిళనాడులో బలమైన వెన్నియార్ల మద్దతున్న పీఎంకే ఇప్పుడు ఏఐడీఎంకేబీజేపీ అలయన్స్ వైపు చూస్తుండటం గమనార్హం. దక్షిణ మరియు డెల్టా ప్రాంతాల్లో థేవర్ల ప్రాబల్యం ఎక్కువ. గతంలో ఏఐడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన పన్నీర్‌సెల్వం, ప్రస్తుత టీటీవీ నాయకుడు దినకరన్‌లు ఈ వర్గానికి చెందినవారే. వీరిద్దరూ తిరిగి ఏఐడీఎంకేబీజేపీ కూటమిలోకి వచ్చే అవకాశాలున్నాయి. అదీకాకుండా ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నయనార్‌నాగేంద్రన్ థెవర వర్గానికి చెందినవాడు. పన్నీర్‌సెల్వం, దినకరన్‌లు ఎన్‌డీఏ కూటమిలోకి చేరి తే, అప్పుడు కూటమికి థెవర వర్గంలో తిరుగుండదు.

ఇక బీజేపీ విషయానికి వస్తే సైద్ధాంతిక ప్రాతిపదిక తప్ప, కులానికి ప్రాధాన్యత లేకపోవడంతో, దానికి ఇప్పటివరకు వున్న ఓట్లశాతంలో ఏవిధమైన మార్పు వుండదు. ఎందుకంటే దీని మద్దతుదార్లు సైద్ధాంతిక ప్రాతిపదికన వుండటం గమనార్హం. అందువల్ల విజయ్ ప్రభావం ఇతర పార్టీ లపై పడినంతగా భాజపాపై పడదు. విజయ్‌వల్ల బాగా దెబ్బతినేది సీమన్స్ నాయకత్వంలోని నామ్ తమిళర్ కచ్చి (ఎన్టీకే) తమిళనాడుకు మరింత స్వేచ్ఛ కావాలని పోరాడే పార్టీ ఇది. యువకులు ప్రధానంగా రాజ్యాన్ని వ్యతిరేకించే వారు ఇందులో సభ్యులు. వీరంతా ఇప్పుడు తమ అ భిప్రాయాన్ని విజయ్‌కి అనుకూలంగా మార్చుకోవచ్చు. ఇక అధికార డీఎంకే పార్టీ విషయానికి వస్తే, ఒకటీ రెండు నియోజకవర్గాల్లో ఓటర్ల అభిప్రాయాల్లో వచ్చిన మార్పులు ప్రభావం చూపవు. రాష్ట్రం మొత్తంమీద పరిశీలిస్తే తక్కువ ఓట్ల తేడాతో ఓటమి పాలైన నియోజకవర్గాల్లోనే డీఎంకేకు అసలైన ప్రమాదం పొంచివుంది. ఉదాహరణకు 2021లో కువందంపాలయం నియోజకవర్గంలో ఏఐడీఎంకే అభ్యర్థికి 9,776 ఓట్ల మెజారిటీ వచ్చింది. విచిత్రమేమంటే ఇక్కడ కమల్ హసన్ పార్టీ ఎంఎన్ఎంకు 23527 ఓట్లు రాగా, ఎన్టీకే పార్టీకి 17897 ఓట్లు వచ్చాయి. మరి ఈ రెండు పార్టీల ఓట్లు కలిపితే ఏఐడీఎంకేకు వచ్చిన మెజారిటీ ఓట్లకంటే ఎక్కువ. ఇదే నియోజకవర్గంలో వ్యక్తిగతంగా పార్టీల ఓట్లశాతం గమనిస్తే, ఎంఎన్ఎం పార్టీకి వచ్చిన ఓట్లు 18శాతం. 2016 ఎన్నికల్లో ఓట్లశాతాన్ని పోల్చినప్పుడు డీఎంకే నుంచి చీల్చుకున్న 6శాతం ఓట్లున్నాయి. నాటి ఎన్నికల్లో డీఎంకే ఈ నియోజకవర్గం నుంచి 3శాతం ఓట్ల తేడాతో గెలవడం గమనార్హం!

ఇదేవిధంగా వచ్చే ఎన్నికల్లో దళపతి నేతృత్వంలోని టీవీకే మొత్తంమీద పదిశాతం ఓట్లు సాధిస్తే డీఎంకే తిరిగి అధికారంలోకి రావడం చాలా కష్టమవుతుంది.

ఓటుబ్యాంకు రాజకీయాలు, కూటములు కట్టడంలో డీఎంకేకు తిరుగులేదు. దీంతోపాటు కుల రాజకీయాలను తనకు అనుకూలంగా మలచుకోవడంలో దిట్ట! ఈ నేపథ్యంలో దళపతి పార్టీ రంగంలోకి వచ్చిన నేపథ్యంలో డీఎంకే అనుసరిస్తున్న ప్రస్తుత వ్యూహాలు ఎంతవరకు పనిచేస్తాయనేది వేచి చూడాల్సిందే. తమిళ రాజకీయాల్లో నేటి పరిణామం ఒక్క సత్యాన్ని వెల్లడిస్తోంది. సంప్రదాయికంగా తమిళ రాజకీయాల్లో వేసే ఎత్తుగడలు, పన్నే వ్యూహాలు ఏమీ తెలియని ఒక కొత్త నాయకుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేశారు. ఛరిష్మా ఓటుగా మారితే, అన్ని వ్యూహాలు, ఎత్తుగడలు సునామీలో కొట్టుకుపోయి, రాష్ట్రంలో కొత్త రాజకీయశకం ప్రారంభం కాగలదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

**అమరావతి,నేటిధాత్రి:** జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# రూ.2,200 కోట్ల పెండింగ్

# బిల్లుల సమస్య తీరాకే కొత్తవి

- అప్పటివరకు 25వేల పనుల ప్రతిపాదనలు కలెక్టర్ల పరిశీలనలోనే
- పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో కేంద్రం తీవ్ర జాప్యం

**జహీరాబాద్ నేటిధాత్రి:** ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల మంజూరుపై ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. కలెక్టర్లకూ అదే సూచన చేసింది. గత ఏడాది (2024-25) చేపట్టిన పనులకు కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యంతో రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు రూ. 2,200 కోట్లకు చేరాయి. ఆరు నెలలుగా చెల్లింపులు నిలిచిపోయాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, డైరెక్టర్ గత మూడు నెలల్లో నాలుగుసార్లు దిల్లీ వెళ్లి పెండింగ్ నిధులు విడుదల చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామాలతో కొత్త పనుల మంజూరుకు ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తున్నా ప్రభుత్వం తొందరపడట్లేదు. బిల్లుల పెండింగ్ కారణంగా కొత్త పనులు చేయడానికి ముందుకొచ్చేవారు తక్కువగా ఉంటారన్నది ఒక కారణమైతే.. వర్షాలు మొదలైనందున ఆదరాబాదరాగా చేసే పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించే అవకాశం ఉందన్నది మరో కారణం. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా 25వేలకు పైగా కొత్త పనుల ప్రతిపాదనలను కలెక్టర్లు తాత్కాలికంగా పక్క పెట్టారు.

### వర్షాకాలం ముగిశాకే కొత్త రోడ్ల పనులు

పూర్తయిన పనులను పోర్టల్లో అప్లోడ్ చేసిన 45 రోజుల్లో కేంద్రం బిల్లులు చెల్లించేది. గత ఏడాది చేసిన మెటీరియల్ పనులకు అన్ని రాష్ట్రాలకూ అక్టోబరు నుంచి నిధులు నిలిపివేసింది. గతంలో ఇలాంటి పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో 2025-26 వార్షిక ప్రణాళిక ప్రకారం ఏప్రిల్ నుంచే కొత్త పనులు మొదలవ్వాలి. ఈ ఏడాది కూడా 4,000 కిలోమీటర్ల రహదారుల పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని రాష్ట్రప్రభుత్వం భావించింది. పనులను తాత్కాలికంగా పక్కన పెట్టి కేంద్రం ఇచ్చే నిధుల కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. మరో రెండు వారాల్లో అవి విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయినా వర్షాకాలం ముగిశాకే పనులు మంజూరుచేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

### తాత్కాలిక సర్దుబాటుకు సమస్యలు

ఉపాధిలో పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు రాష్ట్రప్రభుత్వం తరఫున తాత్కాలికంగా నిధుల సర్దుబాటుకు సాంకేతిక సమస్యలు అడ్డొస్తున్నాయి. ఉపాధి సిబ్బందికి రెండు నెలల జీతాల బకాయిల చెల్లింపులకు ఇటీవల రూ. 60 కోట్లు సర్దుబాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. మెటీరియల్ పనులకు బిల్లుల విషయంలో వెనకడుగు వేస్తోంది. ఉపాధి పనులకు మెటీరియల్ సరఫరా చేసే వెండర్లకు కేంద్రం నేరుగా బిల్లులు చెల్లిస్తోంది. గతంలో పంచాయతీలకు చెల్లించేది. 2019-24 మధ్య వెండర్ విధానం తీసుకొచ్చింది. మెటీరియల్ సరఫరాదారులను వెండర్ల కింద రిజిస్ట్రేషన్లు చేయించారు. వారికే కేంద్ర ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా నిధులు సర్దుబాటు చేసినా ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం అసాధ్యమని అధికారులు అంటున్నారు. ఉద్యోగుల జీతాలు, కార్యాలయాల నిర్వహణకు లేబర్ బడ్జెట్లో 4% నిధులు పరిపాలన ఖర్చులకు (అడ్మిన్ కాస్ట్) కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయిస్తోంది. దీనివల్ల సిబ్బంది జీతాలకు ప్రస్తుతం సర్దుబాటు చేసిన రూ. 60 కోట్లు కేంద్రం నిధులు విడుదల చేశాక తిరిగి వెనక్కి తీసుకునే వీలుంది. మెటీరియల్ పనుల బిల్లులు నేరుగా వెండర్లకు చెల్లిస్తున్నందున, ప్రస్తుతం నిధులు సర్దుబాటు చేసినా తరువాత వెనక్కి రావడం కష్టమని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.

# వార్డుల విభజన నోటిఫికేషన్




**జహీరాబాద్ నేటిధాత్రి:** కోహిర్ మున్సిపాలిటీలో వార్డుల విభజనకు నోటిఫికేషన్ జారీ అయినట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం పదివేల 10, 859 మంది ఓటర్లకు 16 వార్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చంటి నెంబర్ల ఆధారంగా కొత్త వార్డుల ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 11వ తేదీ వరకు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.

# మహిళలు,విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి




**సిరిసిల్ల: (నేటిధాత్రి)** సిరిసిల్ల జిల్లా విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్ బృందం కళాశాలల్లో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గ్రామాల్లో పని చేసే ప్రదేశాల్లో మహిళలకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మే నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 03 06 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ..విద్యార్థినులు,మహిళలు అభద్రతా భావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విద్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్యైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కార్మికుల ఉద్యోగ భద్రత, సౌకర్యాల సాధన కోసం సిఐటియు ను గెలిపించండి





**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్లోని మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో ఈనెల 5వ తేదీన జరిగే పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు ఘనవిజయం అందించేందుకు కార్మికులు పెద్ద సంఖ్యలో ఓట్లు వేయాలని సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మహీంద్రా%డ%మహీంద్రా ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు కంపనీ ముందు జరిగిన ఎన్నికల గేట్ మీటింగ్ లో చుక్క రాములు మాట్లాడుతూ మరో చారిత్రాత్మక వేతన ఒప్పందం 25000 రూపాయలతో చేస్తామని, ఉద్యోగ భద్రత, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, కార్మికులతో పాటు తల్లిదండ్రులకు మెడికల్ కార్డ్ వర్తించేలా 7లక్షలతో చేస్తామని, 3సంవత్సరాలకు అగ్రిమెంట్, 4.50రూ/- డి ఎ పెంచుతామని ఇలా అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐ ఎన్ టి యు సి నాయకులకు కనీసం కార్మికుల పట్ల అవగాహన లేదనీ, కార్మికుల పట్ల కేవలం అవగాహన ఉండి చారిత్రాత్మక వేతన ఒప్పందాలు సాధించి పెట్టి అనేక సౌకర్యాలు సాధించిన ఘనత సిఐటియు దేనని రాబోయే రోజుల్లోనూ వేతన ఒప్పందం ఉందని ఆ వేతనం ఒప్పందాన్ని కూడా మెరుగైందిగా చేయాలంటే సిఐటియుని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, సీపీఎం ఏరియా కార్యదర్శి రాంచందర్, వివిధ పరిశ్రమల యూనియన్స్ నాయకులు నాయకులు పాండు రంగ రెడ్డి, బాగారెడ్డి, మహిపాల్, రాజిరెడ్డి, కనకారెడ్డి, గణేష్, నర్సయ్య, మణి, నారాయణ, సందీప్ రెడ్డి, నరేష్, నర్సింలు, తదితరులున్నారు.

# సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డిలి
- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**జహీరాబాద్ నేటిధాత్రి:**జహీరాబాద్ రాష్ట్రంలోని ప్రతి పేదవారికి సొంత ఇంటికల నెరవేరాలని సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి అన్నారు. మొగడంపల్లీ మండలంలోని మాడ్గి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమి పూజలో వారు పాల్గొని కొబ్బరికాయ కొట్టి, పునాదులు తీసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి,మొగడంపల్లీ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్,ఎంపిడివో మరియు వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మైదం శ్రీకాంత్ ఏకగ్రీవం



**చిట్యాల, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎడు నూతల నిషిదర్ రెడ్డి, మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు చిట్యాల మండలం బిజెపి నూతన కమిటీ ప్రకటించడం జరిగింది ఉపాధ్యక్షులుగా మాచర్ల రఘు నల్ల శ్రీనివాస్ రెడ్డి.సుదగాని శ్రీనివాస్.చింతల రాజేందర్ ప్రధాన కార్యదర్శ గా మైదం శ్రీకాంత్ రావుల రాకేష ఎన్నికైనారు, కార్యదర్శులుగా కుసుంబసుందర్, చిన్నవేణి సంపత్, అనుప మహేష్, వల్లాల నిరోషా, కోశాధికా: పెరుమాండ్ల అనుష మండల కార్య వర్గసభ్యులుగా గాజా నరేష్, ఉమ్మనవేణి రాజేష్ ,బుర్ర తిరుపతి, గుగులోతు వెంకన్న, గజనాల రవీందర్, ఓదెల శ్రీహరి ,బావు బుగులయ్య, రాకేం రాజేందర్, మల్లవేని రమేష్ ,సదా సదానందం, మార్తా అశోక్, గుర్రపు రవీందర్, బుర్ర సాంబయ్య ,పంచిక స్రవంతి, రాయిని మమత ,మైదం శ్రావ్య, జరుపుల కరుణ, గుగులోతు విజేందర్,లావుడియా రాజు, శ్యామల వెంకటేశ్వర్లు, కొడిమాల సారంగపాణి ,పాలకుర్తి బిక్షపతి ,మహేందర్ ,కిసారపు సంధ్యారాణి, తుమ్మల రాజులిలకవత్ నరేష్, నీలం శ్యాంసుందర్, చాడా సమ్మిరెడ్డి, జంగా మధుకర్, యాదన్న గట్టయ్య, లనులి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు.

# ఘనం గా బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**సిరిసిల్ల, (నేటిధాత్రి)** తెలంగాణ సిరిసిల్ల జిల్లా బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు జన్మ దిన వేడుకలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పర్శ హన్మాండ్లు ను శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు బానిసలు కాదు పాలకులు కావాలని ఉద్యమించుచున్న మహోన్నతమైన వ్యక్తి హన్మాండ్లు అన్నారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. పర్శ హన్మాండ్లు జన్మదినం బీసీ లందరికి పండుగ దినం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలు హైదరాబాదులో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీసీల హక్కుల సాధన కోసం జైలు జీవితాన్ని అనుభవించిన గొప్ప వ్యక్తి పర్శ హన్మాండ్లు అని అన్నారు. పర్శ హన్మాండ్లు మునుముందు ఎన్నో పదవులు అధిరోహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్శ హన్మాండ్లు, మల్లేశం, తదితర బీసీ సంఘం నేతలు పాల్గొనడం జరిగినది.

# సూఫీ చారిటబుల్ క్లినిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న




- ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్
- డా??ఎ. చంద్రశేఖర్ గారు, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్
- నియోజకవర్గ ఇంచార్జ్

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని సూఫీ చారిటబుల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సూఫీ చారిటబుల్ క్లినిక్ ఆధ్వర్యంలో మౌజన్ మరియు ఇమామ్ లకు ఉచిత వైద్యం అందించనున్నారు. మరియు నిరుపేదలకు అతితక్కువ ధరలో ?50 రూపాయలకే వైద్యం అందించనున్నారు.ఇలాంటి గొప్ప కార్యాన్ని చేస్తున్నా సూఫీ చారిటబుల్ క్లినిక్ వారిని ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్ మరియు మాజీ మంత్రి డా??ఎ.చంద్రశేఖర్ వారిని ఎంతో ప్రశంశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు,మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ గారు,కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు గారు, మరియు సూఫీ చారిటబుల్ క్లినిక్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ

## వీరస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సై



**నర్సంపేట, నేటిధాత్రి:**
దుగ్గొండి మండలంలోని సీనియర్ ఈనాడు పత్రిక రిపోర్టర్ బైగాని వీరస్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బుదవారం దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన పీసీసీ సభ్యులు



**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట పట్టణ 19వ చెందిన మండల యాదగిరి మరణించగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 16వ వార్డు ఇన్చార్జ్ బాణాల శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, కొంకిస కిరణ్ గౌడ్, రచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్య పల్లెలో రెచ్చిపోయిన భూకబ్జాదారులు


- ఎస్సీల స్మశానవాటిక కబ్జా చేసిన వైనం!
- భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలి:ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్..
- జాతీయ రోడ్డుపై దళితుల ధర్నా..రెండు కిలోమీటర్ల మేర స్థంబించిన ట్రాఫిక్..
- న్యాయం చేస్తామన్న ఎస్సై హామీతో ధర్నా విరమణ.




**వరంగల్ జిల్లా జిల్లా, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని నాగయ్యపల్లెలో కొంతమంది అగ్రకుల రెడ్డి కులస్తులు భూకబ్జాదారులుగా అవుతారమెత్తి రెచ్చిపోయారు. ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారు. సర్వే నెంబర్ 931లో దాదాపు రెండు ఎకరాల భూమిలో ఆది నుంచి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు. ఈ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన పోగుల మహేందర్ రెడ్డి,పోగుల బ్రహ్మయ్య,పోగుల కైలాసం,పోగుల సురేందర్ అను వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి సమాధులను తొలగించి స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేశారని :ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆరోపించారు. కబ్జా పట్ల పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ దళితులకు సంబంధించిన స్మశానవాటిక భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకాలను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు బాగాజీ రజనీకాంత్,జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి కృష్ణ, మాదాసి సాంబయ్య,మాదాసి సుధాకర్,సంగి యాకయ్య,గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు,మాదాసి మల్లయ్య,మాదాసి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి





- సీఎం రేవంత్ రెడ్డికి నర్సంపేట డిపో జేఏసీ విజ్ఞప్తి

**నర్సంపేట, నేటిధాత్రి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జూన్ 5 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగు మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కీలక ప్రకటన చేయాలని ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ కె.రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రావాలని 40 వేల మంది యావత్ ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సహా విశేష కృషి చేశామని, గెలుపులో భాగస్వామ్యం అయ్యామని వారు గుర్తు చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అయితే తమ జీవితంలో అద్భుతం జరుగుతుందని కార్మికులు ప్రతి రోజు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం అయినటువంటి ప్రభుత్వ విలీనం అడుగు దూరంలో ఆగిందని, దాన్ని కేబినెట్ సమావేశంలో “విలీనం అమలు తేదీ” ని సగర్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి కార్మికుల జీవితాలలో వెలుగు నింపాలని వారు కోరారు. మహిళా ప్రయాణీకుల కోసం ఉచిత మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి, ప్రభుత్వానికి ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. పూర్తి స్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రభుత్వంపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడదని, ప్రతి నెల మహాలక్ష్మి డబ్బులతోనే ట్రెజరరీ నుండి జీతాలు సులభంగా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం చెల్లించవచ్చని వారు అన్నారు. విలీనంతో పాటు రెండు పీఆర్సీలు 2021 మరియు 2025 ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులందరం జీవితాంతం ఋణపడి ఉంటామని రంగయ్య, వేణు తెలిపారు.

# ఆదర్శంగా సాధనపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు

- పెద్దమ్మతల్లి దేవాలయ విగ్రహాలకు లక్ష సహాయం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని సాధనపల్లి గ్రామంలో ముది రాజులు తమ ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మా ణానికి పూనుకున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిట్టపల్లి సతీష్ యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచి,దేవాలయంలో ప్రతిష్టిం చే పెద్దమ్మతల్లి, పోతరాజుల విగ్రహాల కోసం లక్ష రూపాయ లు అందజేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి చిందం రవి, గ్రామస్తుల ఆధ్వర్యంలో సతీష్ విగ్రహాలను కొనుగోలు చేసి, గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈనెల 6న విగ్రహాల ప్రాణప్ర తిష్ట కార్యక్రమం నిర్వహించ నున్నారు. తన వయసుకు మించి గ్రామం కోసం పాటు పడుతున్న సతీష్ ను బుచ్చిరెడ్డి, చిందం రవి, గ్రామస్తులు హృదయపూ ర్వకంగా అభినందించి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**జహీరాబాద్, నేటిధాత్రి**
జహీరాబాద్/ఝరాసంగం, ఝరాసంగం పరిధిలో ప్రభుత్వ అనుమతి లేని పత్తి వి త్తనాలు ఎవరూ విక్రయించినా అలాంటి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామ ని ఎస్ఐ నరేష్, హెచ్చరించారు. బుధవారం మండలంలోని కుప్ప నగర్ గ్రామంలో విత్తనాల దుకాణాలను ఎస్ఐ నరేష్ పరిశీలించారు. ప్రతీ రైతు తాము తీసుకునే పత్తి విత్తనాలకు సంబంధించి తప్పనిసరిగా ఆ షాపునకు సంబంధించి రసీదు పొందాలని సూచించారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- కరోనాకాలం నుంచి ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న ప్రధాని మోదీ
- కృతజ్ఞతలు తెలిపిన ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు ప్రణయ్



**నేటిధాత్రి అయినవోలు:**
మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేసిన సందర్భంగా భాజాపాయనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్షాకాల దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ఒకేసారి చేయడాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు మాదాసు ప్రణయ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు మరియు రేషన్ బియ్యం తీసుకున్న పేద మహిళ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది. కరోనాకాలం నుండి దాదాపు నాలుగు ఏళ్లుగా ఉచిత బియ్యం ఇస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలికారు, మోడీజీ పేదల సంక్షేమం కోసం నిరంతరం పేదల పక్షపాతిగా అనిపించుకుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ కోట కిరణ్ కుమార్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాటికాయల ఆనందం, పోలింగ్ బూత్ అధ్యక్షులు కట్కూరి రమేష్, మాదాసు వేణు, కట్ట విజయ్, మహేష్, లెనిన్, శివమణి, తదితరులు పాల్గొన్నారు

## సి.ఐ రఘుపతి రెడ్డిని సన్మానించిన స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు



**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట పట్టణ నూతన సీఐగా ఇటీవల విధుల్లో చేరిన పట్టణ సి.ఐ రఘుపతిరెడ్డి ని స్థానిక స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ స్వచ్ఛంధంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంధ సంస్థలకు తమ వంతు పోలీస్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో ప్రతిభా సంస్థ నిర్వాహకులు, వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఏ.ఎస్.ఆర్. సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, స్వచ్ఛంధ వాలంటీర్ కాసుల వెంకటాచారి, గన్ మెన్ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జహీరాబాద్, నేటిధాత్రి:**
మాజి పాక్స్ చైర్మన్ బస్వరాజు గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,ఝరాసంగం పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,యువ నాయకులు మిథున్ రాజ్ ,మాజి సర్పంచ్ లు ప్రభు పటేల్ , బస్వరాజ్ తదితరులు.

# బిజెపి మండల కమిటీ ఎన్నిక



**శాయంపేట నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీని మండల అధ్యక్షుడు నర హరిశెట్టి రామకృష్ణ ప్రకటిం చడం జరిగింది. ఈ కమిటీలో ప్రకటించిన వారు మండల ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్, రేణుకుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, లావుడియా జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్ రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్ బిజెపి మండల కమిటీని ఎన్ను కున్నారు ఎన్నుకున్న మాట్లాడుతూ కమిటీ సభ్యులు భారతీయ జనతా పార్టీ యొక్క భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తా రని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొర కు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ గురుకులాల సెక్రటరీని విధుల నుంచి తొలగించాలి

- విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి విల్సన్



**నేటిధాత్రి అయినవోలు:**
ఎస్సీ గురుకులాల విద్యార్థుల పట్ల కుల వివక్ష చూపెడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణిని తక్షణమే విధులు నుండి తొలగించి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ప్రధన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ డిమాండ్ చేశారు. మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టు పాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళితుల అభ్యున్నతి కోసం ముందుకు సాగుతూ ఎస్సీ గురుకుల ను దేవాలయాల లాగా వుండాలని చెప్పారు. కానీ ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి ఒక ఐఏఎస్ అధికారిని అయి ఉండి దళిత విద్యార్థుల పై అనుచితమైన వ్యాఖ్యలు చేయడం కుల అహంకారంగా భావించాల్సిన అవసరం ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను దళితులు పక్షాన ఉన్నాను ఉంటాను అని ఎన్నో వేదికల పైన మనకు తెలపడం జరిగింది కానీ ఇటువంటి కులహంకార అధికారుల వలన ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుంది కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి వర్షిని మాట్లాడిన మాటలు మనము గమనిస్తే విద్యార్థులే వారి టాయిలెట్లు కడిగితే తప్పేముంది అనే మాట ఏంతో విషపూరిత మాట కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే వారిని తొలగించండి .వారి మీద రాష్ట్ర ఉన్నత పోలీస్ శాఖకేసును సుమోటోగా తీసుకొని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విచారణ జరిపి తక్షణమే విధుల నుంచి తొలగించాలి గురుకులాల సెక్రటరీ పోస్టును అర్హులైన దళిత అధికారిని వెంటనే నియమించాలి అప్పుడే మా దళిత బిడ్డలకు న్యాయం జరుగుతుంది స్వేచ్ఛగా చదువుకునే విసులుబాటు అందుతుందిఅని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ టి. ఎం. ఆర్. పి. ఎస్ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి**
భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు సీజన్ వ్యాధుల గురించి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగింది హాజరు పట్టికను పరిశీలి ంచి సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు మందుల కొరత లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డే )డేసర్వే చేయాలని మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది అదే రంగాపురం పిడిసిల్ల మోట్ల పెల్లి నూతన సబ్ సెంటర్ లను (పల్లె దవఖానాలను) పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ నాగరాణి డాక్టర్ నవత ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

**జహీరాబాద్ నేటిధాత్రి:**
మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాణిక్ రావు కేక్ కట్ చేసిన అనంతరం గులాబీ శ్రేణులతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి నడిచిన నిజమైన గులాబీ సైనికుడు హరీష్ అని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు గారని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ.. ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావుగారని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ గారితో పాటు హరీష్ గారు శ్రమ, కృషి మరువలేనిదని అన్నారు. హరీష్ రావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ గారిని చేయడంలో హరీష్ రావు గారి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ ,యువ నాయకులు మిథున్ రాజ్ ,చిన్న రెడ్డి,వెంకట్, నర్సింహ రెడ్డి,ఇబ్రహీం,దేవదాస్,గణేష్,సురేష్ ,నరేష్ రెడ్డి,జాకీర్,అశోక్ రెడ్డి,ఇమ్రాన్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహాలకు భూమి పూజ చేసిన నాయకులు



తంగళ్లపల్లి నేటి దాత్రి తంగళ్లపల్లి మండలం లో దేశాయి పల్లె బదనపల్లె తంగళ్లపల్లి గ్రామాలలో నూతన గృహాలకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందని .తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తంగళ్లపల్లి. మండల కేంద్రంలో ఇప్పటివరకు 210. ఇండ్లకు గ్రౌండింగ్ చేయడం తో పాటు పేదింటి కల సాకారం. చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో డబుల్ .బెడ్ రూమ్ పేరు మీద. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంత అన్యాయం జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అటువంటి దానికి. తావు లేకుండా ప్రజా పరిపాలనలో రేవంత్ రెడ్డి సర్కారు ప్రభుత్వం. ప్రజా పరిపాలన అందిస్తుందని. గత ప్రభుత్వాలు చేసిన. అప్పులను తీర్చుకుంటూ. రేవంత్ రెడ్డి. ప్రజా పరిపాలన సాగిస్తూ. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి. అభివృద్ధి పథంలో ఉంచుతున్నారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెన్నుపోటు దినం కాదు

- గుండెపోటు దినం జరుపుకోండి..
- తెలుగు యువత అధ్యక్షులు గోపి నాయుడు..

**పులిచెర్ల, (నేటి ధాత్రి):** పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండల తెలుగు యువత అధ్యక్షులు గోపి నాయుడు మంగళవారం కొత్తపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4న వైఎస్ఆర్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినాన్ని, వాస్తవానికి గుండెపోటు దినంగా పరిగణించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వ అరాచక పాలనను తిప్పికొట్టేందుకు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ గెలుపుకు అఖండ మద్దతు ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం 164 సీట్లతో ఘన విజయం సాధించిందని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తర్వాత భర్తనలతో 11 సీట్లకే పరిమితమైంది. గతంలో ప్రభుత్వంలో అధికార మదంతో అక్రమాలకు, అరాచకాలకు పాల్పడిన వారు ఈరోజు గుండె నొప్పులతో హాస్పిటల్ పాలవుతున్నారు. మకొండలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆవేదనకు లోనవుతున్నారని గోపి నాయుడు తెలిపారు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం అయిన శుభ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద మిఠాయిలు పంచి,బాణ సంచాలు పేల్చి, తొలి సంవత్సరం కూటమి ప్రభుత్వం సాధించిన విజయంతో, హాయిగా, సంతోషంగా, సమాజహిత ధోరణితో రెండవ సంవత్సరం కూడా అభివృద్ధి, సంక్షేమం కార్యకలాపాలతో ప్రజల మన్ననలను పొందగలమని తెలిపారు.

# గద్దర్ సినిమా అవార్డులను వెంటనే రద్దు చేయాలి



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున కవి రచయిత మ్యాదరి సునీల్ మాట్లాడుతూ గద్దర్ అవార్డులలో తెలంగాణ సినిమాకు అన్యాయం జరిగిందని పులి అమృత్ నిర్మించిన సలాం హైదరాబాద్ సినిమాకు అన్యాయం జరిగిందని తెలంగాణ సినిమా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రొడ్యూసర్, దర్శకులు రచయిత పులి అమృత్ సలాం హైదరాబాద్ సినిమా పాటల రచయిత మ్యాదరి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు, సలాం హైదరాబాద్ సినిమా పై వరకు వెళ్లి ఫైనల్ గా ఈ సినిమాను పక్కన పెట్టి ఆంధ్ర సినిమాలకు అవార్డులు ఇవ్వడం అనేది గద్దర్ భావజాలానికి విరుద్ధమని అమృత్ మాట్లాడుతూ ఈ సలాం హైదరాబాద్ సినిమాకు గద్దర్ అవార్డ్ ప్రకటిస్తే ఈ సినిమాలో ఒక మంచి పాట రాసిన కవి రచయిత మ్యాదరి సునీల్ కి గద్దర్ అవార్డు వచ్చే అవకాశం ఉండని ఇందులో నటి నటులకు కూడా అవకాశం ఉండని పులి అమృత్ అన్నారనితెలంగాణ చరిత్ర తెలువని వారికి జ్యూరీ చైర్మన్లు అని వెంటనే తెలంగాణ చరిత్ర తెలిసిన అటువంటి మేధావులను జ్యూరి మెంబర్ గా ఏర్పాటు చేసి తెలంగాణ సినిమాలను బ్రతకనివ్వండి అని సునీల్ తెలిపారు.

# సింగరేణి సంస్థ ఒక రత్న గర్భ

➤తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు గురిజాల రవీందర్ రావు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** సింగరేణి సంస్థ ఒక రత్న గర్భ అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, క్యాతనపల్లి మాజీ సర్పంచ్ గురిజాల రవీందర్ రావు అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణం లోని సివి రామన్ పాఠశాలలోఅడ్వకేట్ కస్తూరి శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి లో ఓపెన్ కాస్ట్ గనులు వచ్చి ఈ ప్రాంతాన్ని బొందలగడ్డ చేస్తేదని నేను ఓపెన్ కాస్ట్ ను వ్యతిరేకిస్తే నా ఉద్యోగాన్ని సంస్థ తీసివేసింది అని అన్నారు. సింగరేణి కార్మికులు, కార్మికేతరులు, చిరు వ్యాపారుల కొరకు అనేక ఉద్యమాలు చేశానని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో రామకృష్ణాపూర్ పట్టణం కనుమరుగవుతుందేమోనని బాధను వ్యక్తం చేశారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగి,అత్యధిక కార్మికులు సింగరేణి సంస్థ లో పని చేసే వారని గుర్తు చేశారు. అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదకత సింగరేణి సంస్థ సాధించి తెలంగాణకు ఒక ఆయువుపట్టుగా నిలిచిందని అన్నారు. మందమర్రి ఏరియాలో మ్యూజియం ఏర్పాటు చేసే అధికారుల, కార్మికుల ఫోటోలు, ప్రతి ఒక్కరి ఫోటోలు, సంస్థలో వాడే వస్తువుల మ్యూజియంలో ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు చూసుకునే అవకాశం ఉంటది కాబట్టి మ్యూజియం అవసరం అని, కొంతమందికి ఉపాధి అవకాశాలు కూడా కలిసొస్తాయని అన్నారు. సింగరేణి లో నాటిన మొక్కలు మరికొద్దా నాటవేదని అన్నారు. కొత్తగూడెం, మందమర్రి ,భూపాలపల్లి మూడు ఏరియాలలో మూడు మ్యూజియాలు ఏర్పాటు చేసేలా సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. దేశంలోని వివిధ సంస్థలకు మ్యూజియాలు ఉన్నప్పుడు సింగరేణి సంస్థ కు ఎందుకు ఉండకూడదని అన్నారు. మ్యూజియాలు ఏర్పాటు చేస్తే వాటి ముందు విలియం కింగ్ కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థను కోరుతామని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**మెట్ పల్లి, నేటిదాత్రి** ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ జీఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రొస్డింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందన్నారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ ను పునప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా నేటిధాత్రి:** డీ యర్ ఏఎస్ రావు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మల్బార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్ ప్రారంభోత్సవంనకు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ డిగ్రీ కళాశాల లో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్




**సిరిసిల్ల, (నేటిధాత్రి)** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ "టెక్ బ్రిక్స్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్" ఆధ్వర్యంలో డిగ్రీ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు,ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగానికి సెలెక్ట్ కావడానికి అర్హతలుఏదైనా డిగ్రీ పాస్ అయ్యి ఉండాలని, టైపింగ్ లో మంచి నైపుణ్యం ఉండాలని తెలిపారు. అంతేకాకుండా 25 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని తెలిపారు. విద్యార్థులను టైపింగ్ టెస్ట్ మరియు ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ చేయడం జరుగుతుందనీ తెలిపారు. జీతం నెలకు 20000 నుండి 25000 వరకు ఇవ్వబడునని తెలిపారు. జాబ్ లొకేషన్ హైదరాబాద్. ఇంటర్వ్యూ కోసం విద్యార్థులు తేదీ: 06/06/2025 అనగా శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హజారు కాగలరు. వచ్చేటప్పుడు 2 బయోడేటా ఫామ్ లు తీసుకొని నేతాజీ డిగ్రీ కళాశాల, ఆటోనగర్ సిరిసిల్ల లో సంప్రందించగలరని కళాశాల యాజమాన్యం తెలిపారు.

# గుంతలు పూర్తిగా పూడ్చని వైనం ప్రమాదాలకు నిలయం



**నేటిధాత్రి -మహబూబాబాద్:** బయ్యారం మండల పరిధి నామాలపాడు నుంచి కాచన పల్లి రహదారి మార్గం పక్కన కేబుల్ కోసం తవ్విన గుంటలు పూర్తిగా పూడ్చకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. గతంలో బిఎస్ఎన్ఎల్ టవర్ కేబుల్ లైన్ వేయడం కోసం యంత్ర సాధనాలతో తీసిన గుంతలు పుడ్చకపోవడతో రహదారి ప్రయాణికులకు, పశువులకు ప్రమాదంగా మారి సతమతమవుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. అసంపూర్తిగా ఉన్న గుంటలలో ద్విచక్ర వాహనాలు, వాహనదారులు,మూగ జంతువులు పడి ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నాయి. గుత్తేదారు గుంతలు పూడ్చకపోవడం ద్వారానే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, జిల్లా అధికారులు చోరువచూపి ప్రమాదాల బారిన పడకుండా కేబుల్ కోసం వేసిన గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చుతారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వి.కోటలో ఎమ్మెల్యే అమర్ సుడిగాలి పర్యటన



**వికోట, (నేటిధాత్రి):** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి బుధవారం వీ.కోట మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. మండలంలోని చింతమాకుల పల్లె పంచాయితీ తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ రమేష్ సోదరుడు గంగాధరం ఏ చిట్టి వివాహ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా చింతమాకుల పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డిఏ చిట్టి కుమారుడు రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం హైదరాబాదులో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబీకులను కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రాంబాబు, సూపర్ బజార్ ఉపాధ్యక్షులు సుధాకర్,యువ నాయకులు ధీరజ్,శబరిష్, మరియు హరి, మురుగేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పండగ కాదు ఈ ప్రభుత్వం సుద్ద దండగ తిరుపతి ఎంపీ



- సర్వేపల్లి నియోజకవర్గం వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న
- ఎంపీలు మిథున్ రెడ్డి,మద్దిల గురుమూర్తి.

**తిరుపతి, (నేటిధాత్రి):** కూటమి ప్రభుత్వం మోస పూరిత హామీలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల కేంద్రంలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ, మిథున్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటాచలం సర్వేపల్లి రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మోస పూరిత హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈరోజు ప్రజలకు పండగ దినమని కూటమి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఏద్దేవా చేశారు. ఇది పండగ చేసే ప్రభుత్వం కాదని సుద్ద దండగ ప్రభుత్వం అని ప్రజలు అనుకొంటున్నారని ఎంపీ అన్నారు. కూటమి ఇచ్చిన మోసపూరిత హామీలు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని దావానంలా దహిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు అక్రమ కేసులతో వైసీపీ కార్యకర్తలని, నాయకులని వేదిస్తున్నారని, ఇలాంటి ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ వైఫల్యాలపై ఇలాంటి నిరసన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి కోరుట్లలో స్వాగతం పలికిన జువ్వాడి నర్సింగ్ రావు



**మెట్ పల్లి, నేటిధాత్రి**

జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న వివేక్ వెంకటస్వామి కోరుట్ల నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి కోరుట్ల పట్టణ సాయిబాబా దేవాలయం వద్ద స్వాగతం పలికి ఆరపేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మెట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగ్ రావు స్వగృహం జువ్వాడి భవన్ లో ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు అనంతరం ఆర పేటలో వై కన్వెన్షన్ హాల్ లో జరిగిన మాలలా గర్జనలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి మాజీ కేంద్ర మంత్రి వర్యులు సభ్యులు కీ"శే" గడ్డం వెంకట స్వామి చిత్రపటానికి పూల మాలాలు వేసి నివాళులర్పించి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని శాలువాతో సత్కరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మాలల గర్జన కార్యక్రమానికి విచ్చేసిన వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ నేతిధాత్రి:** పట్టణం లోని శుభం కన్వెన్షన్ హాల్ లో జరిగిన మహిళ నాయకురాలు షీలా రమేష్ గారి కూతురి వివాహా వేడుకల్లో కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు శ్రీ కొన్నింటి మాణిక్ రావు, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,పాక్స్ చైర్మన్ స్రవంతి రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ , ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ ,యువ నాయకులు మిథున్ రాజ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప , వెంకట్ ,దీపక్, శంకర్ పటేల్ ,నర్సింహా రెడ్డి,రేవనప్ప తదితరులు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఎస్టీయూ లక్ష్యం




**సిద్దిపేట, నేటిధాత్రి** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఎస్టీయూ టియస్ లక్ష్యమని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం. పర్వత్ రెడ్డి, జి. సదానందం గౌడ్ అన్నారు. బుధవారం సిద్దిపేట లోని పి ఎస్ డబ్ల్యుఏ భవన్ లో సంఘ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. విద్యాశాఖలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితు లను చర్చించి, పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు పెంపు కోసం సమష్టిగా కృషి చేద్దామని చెప్పిన అధికారులు ఏక పక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బడి బాట కార్యక్రమం ముగిసిన తర్వాతే విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని కోరారు. హాహాప్రాథమిక పాఠశాలల్లో 11 నుండి 60 వరకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధన అశాస్త్రీయమని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల్లో ఒకహాహాడిఎ, ఒకటో తేదీన వేతనం మినహా ఏ ఒక్క అంశం అమలు కాలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెండింగులో ఉన్న ఐదు డిఎలను తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సప్లమెంటరి హాహాబిల్లులన్నింటిని ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్హాహావిధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్హాహావిధానాన్ని అమలు చేయాలని, జీవో 317 సమీక్షించి బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బదిలీలకుహాసంబంధించి శాశ్వత క్యాలెండర్ రూపొందించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కొత్తహాహాపీఆర్సీ ని ప్రకటించి 6 నెలలలోపు సిఫారసులను అమలు చేస్తామని హామీని విస్మరించడం సరికాదన్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్హాతో అన్ని రకాల జబ్బులకు, అన్ని ఆసుపత్రులలో వైద్యం అందే విధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండాహాహాత్రిసభ్య అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక పై ముఖ్యమంత్రి చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో సంఘ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య నాయకులు జుట్టు గజేందర్, పోల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర, యం. రమేష్ కుమార్, శీతల్ చౌహాన్, మద్దల రవీందర్ రెడ్డి, ఖాతా యాదగిరి, లింగా రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పట్నం భూపాల్, మ్యాడ శ్రీధర్ పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై యువతకు అవగాహన



బాలానగర్, నేటిధాత్రి

సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ పోలీసులు బుధవారం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రజలకు పలు విషయాలపై సైబర్ క్రైమ్ పై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు, యువత అవగాహన పెంచుకుని ఏటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొబైల్ వినియోగదారులు అపరిచిత వ్యక్తులకు ఓటిపి, వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సుజ్ఞానం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుక లో టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్విర్

**జహీరాబాద్ నేటిధాత్రి:**

జహీరాబాద్ పట్టణం లోని శుభం కన్వెన్షన్ హాల్లో షీలా రమేష్ గారి కూతురి వివాహ వేడుకలో పాల్గొని అక్షంతలు వేసి నూతన వధువు వరులకు శుభాకాంక్షలు తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుచ్చుబుద్దీన్ బిజీ సందీప్ రేవనప్ప శంకర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ కళాశాలలో రైతులకు అవగాహన సదస్సు



**తంగళ్ళపల్లి నేటిధాత్రి** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాలలో జరిగిన రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు అధికారులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో జూన్ 4న రైతులతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం రైతు వేదికలో జరిగిందని ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ పంటలకు సిఫారసు చేసిన %ఎ%మోతాదులోనే యూరియాను పచ్చి రొట్ట ఎరువులను వర్మి కంపోస్టు జీవన ఎరులను భూసార పరీక్ష ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను. అందించడం బట్టి రసాయన ఆధారిత పురుగు మందులను. మాత్రమే ఉపయోగించడం మరియు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను పాటించడం పంట కోసం చేసిన వివిధ విత్తనాలను రసాయనిక ఎరులను మరియు రసాయనిక మందులు కొనుగోలు చేసిన రసీదులను. భద్ర పరచాలని. సాగునుటి యజమాన్యం తడి పొడి పద్ధతితో పాటు వరి సాగు. మల్చింగ్ సుస్థిరమైన వ్యవసాయ కోసం పంట మార్పిడి మరియు పంట వైవిద్దీకరణ పూల మరియు మునగ సాగు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం యూట్యూబ్ ఛానల్ ను మరియు ఏ యు వారి చేను కబుర్లు రేడియో కార్యక్రమాన్ని.. ఉపయోగించడం ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం రైతుల వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు తదుపరి కార్యక్రమంలో అంశాలను పాటిస్తామన్నారు ఇట్టి కార్యక్రమంలో. శాస్త్రవేత్తలు. డాక్టర్ . సిహెచ్. రమేష్. డాక్టర్ హిందూజ. ఎన్ ఏ.. శాస్త్రవేత్త డాక్టర్ శృతి. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు. శ్రీనివాస్ రెడ్డి. వేణుగోపాల్. వ్యవసాయ అధికారి. కే సంజీవ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. ఈ శ్రీనివాస్ రెడ్డి. ప్రాథమిక వ్యవసాయ సహాయ సంగం చైర్మన్ కె భాస్కర్. విజేందర్ రెడ్డి. వ్యవసాయ విస్తరణ అధికారులు. గౌతమ్ లక్ష్మణ్. విద్యార్థులు సిద్ధార్థ మరియు సన్నీ ప్రసాద్ రైతులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పని ప్రదేశంలో ప్రథమ చికిత్స నీడ నీటి సౌకర్యాలు కల్పించాలి



చిట్యాల, నేటిధాత్రి:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల ప్రజా పరిశత్ కార్యాలయం వారంతా సమావేశంనకు ముఖ్య అతిథులు గా డి ఆర్ డి ఓ పోరిక బాల కృష్ణ (జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హాజరయ్యారు ఈ సందర్భంగా డిఆర్ డీవో మీటింగ్ లో మాట్లాడుతూ దీనసరి కూలి 307/- రూపాయలు వచ్చు విధంగా మా సిబ్బంది కి సూచనలు చేశాము వాళ్ళు చెప్పిన కొలతల ప్రకారం పని చేసి 300 ల నుండి 307 రూపాయలు వచ్చు విధంగా పని చేయమని చెప్పారు అదేవిధంగా పని వద్ద కల్పించాలని నీడ, ప్రథమ చికిత్స పెట్టె, నీటి సౌకర్యం విధిగా పంచాయతీ కార్యదర్శులకు కల్పించాలని చెప్పారు తర్వాత రేపు రాబోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని క్రింద తీసుకున్న స్థలాలను పంపించి టార్గెట్ ప్రకారం నాటించాలి అని చెప్పారు ఎస్సి ఎస్టీ చిన్న సాంకారు రైతులకు పండ్ల తోటలపథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు మండల కార్యాలయనకు వచ్చిన పంచాయతీ కార్యదర్శులకి ఫీల్డ్ అసిస్టెంట్స్ కి సమీక్ష సమావేశం తీసుకున్నారు ఈ కార్యక్రమం లో జయశ్రీ ఎంపీడీఓ క్వాలిటీ కాంట్రోలర్ ధర్మసింగ్ ఏపీవో అలీం,సాంకేతిక సహాయకులు, సుధాకర్, అపర్ణ, స్వామి, ప్రవంతి, పంచాయతీ కార్యదర్శులు,స్వాప్న జిల్లా కోర్డినేటర్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నిరుపేద కుటుంబికుని కల ఇందిరమ్మ ఇల్లు

కరీంనగర్, నేటిధాత్రి:



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం రామడుగు, కొక్కరకుంట, వన్నారం గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ మండల అధికారులు గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకోవాలని, లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గోపాలరావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, వెన్న రాజమల్లయ్య, రామడుగు కార్యదర్శి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడే శంకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కర్ర శీను, పొన్నం మల్లేశం, బత్తిని అజయ్, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి


- ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.
- పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.



నేటి ధాత్రి, మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉండి, బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతున్నదనీ తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ను కలిసి విద్యారంగ సమస్యలపై పి డి ఎస్ యు ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ,విద్యార్థులు లేరనే సాకుతో మూసివేతకు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేతకు గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోపక్క ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీ తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ హంగు ఆర్భాటాలు చూపించే విధంగా కరపత్రాలు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ తెలిపారు. ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి, కార్పొరేటు,ప్రైవేటు అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై, బెల్టు, పాఠ్యపుస్తకాల పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలువరించాలని, పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను ఆర్థిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్,పట్టణ నాయకులు శేఖర్, దీపక్, సుందర్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్, నేటిధాత్రి:

ప్యాలారం బసవరాజ్ ఝరాసంగం పట్టణంలోని నూతనంగా గృహప్రవేశం చేస్తున్న బసవరాజ్ గారికి గృహప్రవేశం శుభాకాంక్షలు తెలిపిన టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వాడితోపాటు కాంగ్రెస్ నాయకులు కుతుబుద్దీన్ సత్తార్ భాయ్ ఎజాస్ బాబా బిజీ సందీప్ తదితరులు ఉన్నారు.

# గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు ట్రెంచ్ ఏర్పాటు చేయాలి

**నేటిధాత్రి, గార్ల:** మండలంలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో కబ్జాకు గురైన చెరువు శిఖం భూములకు వెంటనే ట్రెంచ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మంగపతి రావు భవనంలో మల్లెల నాగమణి అధ్యక్షత జరిగిన మండల కమిటీ సమావేశంలో శ్రీనివాస్, సత్యవతిలు మాట్లాడుతూ, మండలానికే అతిపెద్ద చెరువు గా ఉండి,అటు ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఇటు రైతుల లెక్కల ప్రకారం సుమారుగా 18 వందల ఎకరాల వరి పంటల భూములకు సాగునీరు అందించే ఈ చెరువు శిఖం భూములను యథేచ్ఛగా



ఆక్రమించుకుని పట్టాలు చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రెవెన్యూ అధికారులు స్పందించి శిఖం భూములు కబ్జా కాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేసి భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు కె. ఈశ్వర్ లింగం, వి. పి. వెంకటేశ్వర్లు,ఐ. గోవింద్,ఎల్లయ్య, మౌనిక,ఉపేందర్ రెడ్డి, బి. లోకేశ్వరావు,కైబాబు,మౌలానా, సిహెచ్. మౌనిక, ఎ. రామకృష్ణ,కె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటికల సాకారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**తంగళ్ళపల్లి నేటి ధాత్రి**

తంగళ్ళపల్లి మండలం. టెక్స్టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో. గ్రామంలో లబ్ధిదారులకు. ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగిందని తెలియజేస్తూ. ఈ సందర్భంగా సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గడ్డం మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి సీఎం పరిపాలనలో పేద ప్రజలకు ఇండ్లు లేని లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని సంకల్పంతో ఇల్లు నిర్మించాలని తెలంగాణ ప్రజా పరిపాలనలో ప్రజలు అందరూ. మంచిగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి ధ్యేయంగా. ప్రజా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి. పొన్నం ప్రభాకర్ రెడ్డికి. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి. సిరిసిల్ల





నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రచన. కొంపల్లి శ్యాం. కొండ రాజు. పొన్నం కనకయ్య. అడి గొప్పల రాము. యమునా. ముంతాటి శారద. జ్యోతి. మౌనిక. సంపతి శ్యామల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రేయాన్స్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది

- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.
- ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలు గుర్తించాలి.
- ప్రమాదం జరగడానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



**జడ్చర్ల, నేటిధాత్రి** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే సహించేది లేదని, అందుకు కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. జడ్చర్ల పట్టణంలోని మూడవ వార్డులో బుధవారం విద్యుత్ షాక్ తో శ్రేయాన్స్ అనే పదేళ్ల బాలుడు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లనున్నాయని వాటి కారణంగా ప్రజల ప్రాణాలకు ఆపద వాటిల్లకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని స్పష్టం చేసారు. ప్రత్యేకించి వానకాలంలో విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి కోరారు. రక్షణ లేని ట్రాన్సఫర్మర్ల వద్ద ప్రమాదాలు జరగడంతో పాటుగా గాలి వానలకు విద్యుత్ వైర్లు తెగిపడటం వల్ల కూడా ప్రాణాలు పోయే ప్రమాదాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే అధికారులు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాతంతాలను గుర్తించి, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని సూచించారు. దీని కోసం అవసరమైతే అదనపు నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి తాను కృషి చేస్తానన్నారు. అయితే ఇటీవల జడ్చర్లలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో అధికార సిబ్బంది నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు వస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ అధికారుల తప్పిదాలు, నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడితే తాను సహించేది లేదని, అందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

**హృదయం ద్రవించిపోయింది:** బుధవారం జడ్చర్లలోని 3వ వార్డులో విద్యుత్ షాక్ తో మరణించిన శ్రేయాన్స్ ను చూసి తన హృదయం ద్రవించి పోయిందని, జరిగిన సంఘటన తనను కలచివేసిందని అనిరుధ్ చెప్పారు. శ్రేయాన్స్ తండ్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొక్కా రాఘవేందర్ ను ఎమ్మెల్యే ఫోన్ లో పరామర్శించారు. బంగారు భవిష్యత్తు కలిగిన బాలుడి జీవితం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం ఎంతో బాధాకరమని చెప్పారు. ఆ చిన్నారి బాలుడు మృతితో ఆ కుటుంబానికి ఏర్పడిన లోటు ఎవరూ పూడ్చలేనిదన్నారు. ఈ ఆపద సమయంలో ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళారెడ్డి శ్రేయాన్స్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాఘవేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఫార్మసి మందులను పోర్టల్ లో ఎంట్రీ చేయాలి

- డాక్టర్ బి.రవి రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**నేటి ధాత్రి, మహబూబాబాద్,**

జిల్లాలో వ్యాప్తంగా పనిచేస్తున్న ఫార్మసీ వైద్య సిబ్బంది అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్,ఐ యు సి డి జిల్లాకు వచ్చినఅన్ని రకాల మందులు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఫార్మసీ వైద్య సిబ్బందిలో తో ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ,వర్షాకాలంలో మందులన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,లోక్య,ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



గురువారం 5-06-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 61 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888










# బడులా అవి బండెల దొడ్లా?

## ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేటు స్కూళ్లు

- లక్షలకు లక్షల ఫీజులు వసూలు
- పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న స్కూళ్లు
- తెలంగాణలో ప్రతి ఏటా కొన్ని వేల కొత్త స్కూళ్లు



- బ్రాంచీల మీద బ్రాంచీలతో కార్పొరేట్ స్కూళ్లు
- అరకొర సౌకర్యాలు.. గాలి కూడ ఆడని గదులు
- మూడు నాలుగు అంతస్తుల భవనాలు
- పిల్లలను గొర్రెల మందల్లా కుక్కేస్తున్నారు
- ప్లే గ్రౌండ్‌లకు దిక్కు లేదు
- ప్రశాంతమైన వాతావరణం అసలే వుండదు
- హైదరాబాదు తో పాటు శివారు ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో వెలుస్తున్న స్కూళ్లు
- జిల్లాలు, మండలాలు, గ్రామాలలో కూడా అనేక ప్రైవేటు స్కూళ్లు
- ఇబ్బడి ముబ్బడిగా ప్లే స్కూళ్లు
- ఉద్యోగాలు చేసుకునే వారి పిల్లల కోసం పెద్ద ఎత్తున ప్లే స్కూళ్లు
- గల్లీ స్కూళ్లలో వేలకు వేలు ఫీజులు
- కార్పొరేట్ స్కూళ్లలో లక్షలకు లక్షలు వసూలు
- జనవరి నుంచే కార్పొరేట్ స్కూళ్లలో అడ్మిషన్లు
- వేలకు వేలు అడ్వాన్సులు...ట్యూషన్ ఫీజులు
- అకాడమిక్ ఇయర్ పూర్తి కాకుండానే దోపిడీ మొదలు
- ఎక్కడికక్కడ ఇబ్బడి ముబ్బడిగా అడ్మిషన్ల జోరు
- ఇప్పుడు అడ్మిషన్లు తీసుకుంటే కొంత తగ్గింపు
- ఇప్పుడున్న ఫీజులు తర్వాత పెరగొచ్చు
- ఆలస్యం చేస్తే సీట్లే దొరక్కపోవచ్చు
- ఇవీ ప్రైవేటు స్కూళ్లు సాగిస్తున్న ప్రకటనలు
- కార్పొరేట్ స్కూళ్లలో కూడా కనీస శిక్షణ లేని టీచర్లే ఎక్కువ

హైదరాబాద్,నేటిధాత్రి:

అవి బడులా బండెల దొడ్లా! హైదరాబాద్ నుంచి మొదలుపెడితే, ఆఖరుకు పల్లెల్లో కూడా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు స్కూళ్లు ఎలా వుంటున్నాయో అధికారులు చూస్తున్నారా? కనీసం పట్టించుకుంటున్నారా? పర్యవేక్షిస్తున్నారా? అధికారుల పర్మిషన్లతోనే ప్రైవేటు స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నారా? అధికారులను లెక్క చేయకుండానే పుట్టుకొస్తున్నాయా? ఎక్కడిక్కడ వెలుస్తున్న ప్రైవేటు బడులు ఎలా వుంటున్నాయో, వున్నాయో పర్యవేక్షించిన తర్వాతనే అనుమతులిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు ఒక స్కూల్ ఏర్పాటు చేయాలంటే ఎలాంటి సౌకర్యాలు వుండాలో స్పష్టమైన లెక్కలున్నాయి. చట్టంలో సూచించబడ్డాయి. స్కూల్ ఎలాంటి వాతావరణంలో వుండాలో కూడా నిర్ధిష్టంగా చెప్పబడి వుంది. అసలు పాఠశాల భవనం ఎలా వుండాలో స్పష్టంగా చట్టంలో సూచించడం జరిగింది. ప్రతి స్కూల్ విశాలమైన, ప్రశాంతమైన వాతావరణంలో అర్ధ చంద్రాకారాపు ఆకారంలో భవన నిర్మాణం వుండాలి. గాలి వెలుతురు దారాలంగా రావాలి. ఒక తరగతి ఎలా డిజైన్ చేయాలో చెప్పబడి వుంది. ఒక తరగతిలో ఎంత మంది విద్యార్థులు వుండాలో కూడా విద్యా హక్కు చట్టంలో స్పష్టంగా రాసి వుంది. ప్రభుత్వ పాఠశాలలు అన్ని ఈ సౌకర్యాలు కలిగి నిర్మాణం చేసి వున్నాయి. మరి ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు ఇలాంటి వాతావరణ పరిస్థితులలో నిర్మాణాలున్నాయా? ఆ మౌలిక సదుపాయాలు ఎన్ని ప్రైవేటు స్కూళ్లలో వున్నాయి? ఈ విషయాలు ఏ అధికారులన్నా పట్టించుకుంటున్నారా? ఆ చట్టం అమలు చేస్తున్నారా? చట్ట ప్రకారం నిర్మాణంలో లేని స్కూళ్ల అనుమతులు రద్దు చేశారా? చేస్తున్నారా? విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటే తెలంగాణలో వున్న ప్రైవేటు స్కూళ్లలో కనీసం ఎనభై శాతానికి పైగా స్కూళ్లు మూసివేయబడతాయి. హైదరాబాదులో తొంభై ఐదు శాతం ప్రైవేటు స్కూళ్లు మూసివేయొచ్చు. కానీ అధికారులు కదులుతున్నారా? చర్యలు తీసుకోగలరా? ఆ ఉదాసీనత ఎవరిది? ఆ నిర్లక్ష్యం ఎవరిది? ఆ అలసత్వానికి బాధ్యులెవరు? ప్రతి జిల్లాలో పదుల సంఖ్యలో ఉన్నతాధికారులున్నారు. జిల్లా, మండల స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నారు. మరి వాళ్లంతా ఏం చేస్తున్నారు. ఇకపోతే అలాంటి స్కూళ్ల దోపిడీ గురించి రాస్తే రామాయణం అవుతుంది. ప్రైవేట్ స్కూళ్లు అప్పుడే అడ్మిషన్ల దుకాణాలు తెరిచాయి! ఇంకా ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి కాలేదు. పరీక్షలు నిర్వహించలేదు. ఫలితాలు ప్రకటించలేదు. వేసవి సెలవులు ఇవ్వలేదు. కానీ కొత్త అకాడమీ అడ్మిషన్లు మాత్రం జోరుగా సాగుతున్నాయి. ఆలోచించిన ఆశా భంగం అన్నట్లు సీట్లు నిండిపోతున్నాయంటూ ప్రచారం సాగిస్తున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ స్కూళ్ల నుంచి చిన్నా చితకా స్కూళ్లలో పరీక్షల

విద్యా హక్కు చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కూడా ఇందులో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఎలాంటి అనుమతులు లేని స్కూళ్లు అనేకం వున్నాయి. అధికారులు కనీస తనిఖీలు నిర్వహించింది లేదు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఎన్ని అనుమతులున్న ప్రైవేటు స్కూళ్లు వున్నాయో, అనుమతులు లేనివి ఎన్ని వున్నాయో కనీస సమాచారం కూడా వారి వద్ద పూర్తి స్థాయిలో లేదని తెలుస్తోంది. అందుకే ఎవరికి వారు, ఎక్కడ పడితే అక్కడ ఏటా కొత్త కొత్త స్కూళ్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక అనేక కార్పొరేట్ స్కూళ్లు బ్రాంచీల మీద బ్రాంచీలు ఏర్పాటు చేస్తున్నారు. అటు కార్పొరేట్ స్కూళ్లు గాని, ఇటు చిన్నా చితకా స్కూళ్లలలో వసతుల లేమితోనే నిర్వహిస్తున్నారు. ఇరుకైన గదులు. సరైన మార్గం లేకుండా చిన్న చిన్న బిల్డింగ్ లలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు చాలా స్కూళ్లలో ఆట స్థలం వుండదు. కనీసం ప్రేయర్ చేయించడానికి సైతం స్థలం లేని స్కూళ్లే అధికం. ఇక బోధన విషయానికి వస్తే మాత్రం నిపుణులైన అద్యాపకులు ఎక్కడా కనిపించరు. అరకొర చదువులు వదిన వాళ్లే ఎక్కువగా కనిపిస్తారు. పిల్లల నుంచి మాత్రం భారీగా ఫీజులు వసూలు చేస్తారు. ఒక స్కూల్‌లో ఉపాధ్యాయుడి నియామకం జరగాలంటే కనీస అర్హతలు నిర్ధారించి వుంది. ప్రైమరీ స్కూల్ అయితే కచ్చితంగా టిటిసి చేసి వుండాలి. హై స్కూల్ అయితే బిఈడీ పూర్తి చేసి, టెట్ కూడా పాస్ అయి వుండాలి. ఎందుకంటే టీచర్ అనగానే పాఠాలు చెప్పడం మాత్రమే వస్తే సరిపోదు. టీచర్ అంటే కనీసం అర్థం, అవగాహన లేని వాళ్లు స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ట్రెయిన్డ్ టీచర్ అయితే బిఈడీ, టిటిసిలలో విద్యార్థుల మానసిక పరిస్థితులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయిస్తారు. విద్యార్థుల మానసిక సామర్థ్యాలపై పూర్తి ట్రైనింగ్ టీచర్ల అవగాహనతో వుంటారు. చైల్డ్ సైకాలజీ చదువుకొని వుంటారు. చైల్డ్ మెథడాలజీపై పట్టున్నవారుంటారు. ఏ విద్యార్థికి ఎలా పాఠం చెబితే అర్థం చేసుకోగలరన్న దానిపై పూర్తి జ్ఞానంతో వుంటారు. అంతే గాని స్కూళ్లను బందర దొడ్డిలా మార్చి గుంపంతటికీ ఒకేలా పాఠం చెబితే అందరూ అర్థం చేసుకోలేరు. ఒత్తిడిని తట్టుకోలేని పిల్లలకు ఎలా పాఠం చెప్పాలి. ఎలాంటి అవగాహన తో వారికి పాఠం బోధించాలన్నది కేవలం ట్రైన్డ్ టీచర్లకు మాత్రమే తెలుస్తుంది. చాలా మంది పిల్లల ఎంతో సెన్సిటివ్ గా వుంటారు. అలాంటి వారికి అర్థమయ్యే తరహాలో సబ్జెక్టు చెప్పడంలో శిక్షణ పొందిన అద్యాపకులకే సాధ్యమౌతుంది. అందువల్ల ప్రైవేటు స్కూళ్లు ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి పాఠశాలల నిర్వహణ మూలంగా ఇటీవల కొంత మంది విద్యార్థులు చనిపోయిన ఘటనలున్నాయి. తల్లిదండ్రులకు కడుపుకోతలను మిగిల్చుతున్నాయి. ఇక ఇటీవల స్కూళ్లతో పాటు ప్లే స్కూల్స్ కూడా విపరీతంగా ఏర్పాటు చేస్తున్నారు. తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయడం వంటి పరిస్థితులు వున్నవారు ఎక్కువగా తమ పిల్లల్ని ప్లే స్కూళ్లలలో జాయిన్ చేస్తున్నారు. కాస్త అడుగులు వేయడం వచ్చే పిల్లల్ని కూడా ఇలాంటి స్కూళ్లలో జాయిన్ చేస్తున్నారు. ఇది కూడా ఇప్పుడు మార్కెట్ లో ఒక వ్యాపారమైపోయింది. ఇంట్లో తమ పిల్లల్ని చూసుకునే తీరిక, వీలు, ఓపిక లేని తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులకు అప్పగిస్తున్నారు. వందల మందికి ఐదారుగులు మహిళా టీచర్లు, ముగ్గురు నలుగురు ఆయాలతో వాటిని నిర్వహిస్తుంటారు. వాళ్లు ఏ మాత్రం అలసత్వం వహించినా పిల్లల పరిస్థితి ఎలా వుంటుందని ఏ ఒక్క తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. తల్లిదండ్రులు ఇలా వుండడం వల్ల విచ్చలవిడిగా ప్లే స్కూళ్లు వెలుస్తున్నాయి. కానీ అధికారులు పర్యవేక్షణ లేదు. సందర్శన అసలే లేదు. నియంత్రణ అన్నది కనుచూపు మేరలో లేదు.

- విద్యా శాఖ అధికారుల అలసత్వం
- ప్రైవేటు స్కూళ్లపై కరువైన నియంత్రణ

## తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేటు స్కూళ్ల దోపిడీకి అడ్డూ అదుపు లేదు

కోలాహలం కన్నా అడ్మిషన్ల హడావుడే ఎక్కువగా కనిపిస్తోంది. స్కూళ్ల ముందు జాతర తలపిస్తోంది. ప్రతి రోజు ప్రైవేటు స్కూళ్ల ముందు వందల సంఖ్యలో వాహనాలు. పిల్లలు, వాళ్ల తల్లిదండ్రులు. అడ్మిషన్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. గతంలో కొత్త అకాడమీ ఇయర్ మొదలైన తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ సాగేది. కొంత కాలానికి వేసవి సెలవులలో అడ్మిషన్లు సాగించే వారు. ఇప్పుడు ఏకంగా జనవరి నెలలోనే స్కూళ్ల ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అడ్మిషన్లు మొదలుపెడుతున్నారు. వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. పిల్ల పుట్టక ముందే కుళ్ల కుట్టి పెట్టుకున్నట్లు అడ్మిషన్లతోనే పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, షూజులు, బ్యాచులు, టిఫిన్ బాక్స్‌లు, ఇతర అన్ని రకాల వస్తువులు అడ్మిషన్ల నాడే తల్లిదండ్రులకు అంటగడుతున్నారు. ఇంతటి దుర్మార్గం గతంలో పెద్దగా కనిపించేది కాదు. తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేటు స్కూళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్నాయి. పేద ప్రజల బలహీనతను సొమ్ము చేసుకుంటున్నాయి. పెద్ద పెద్ద స్కూళ్లకు దీటుగా ఫీజులు ఇష్టానుసారం వసూలు వేస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో మాత్రం వెనుకబడి వుంటున్నాయి. నిబంధనలు గాలికి వదిలేస్తున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు



- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు
- కేబినేట్ భేటీలో మంత్రులతో సీఎం చంద్రబాబు

**అమరావతి,నేటిధాత్రి:**
ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పు చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

# పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

## నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సీఎం

**అమరావతి,నేటిధాత్రి:**
యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం



పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.


# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు



**అమరావతి,నేటిధాత్రి:**
2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం




- ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి
- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సీఎం స్వాగతం

**బెంగళూరు ,నేటిధాత్రి:**
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# అటవీ శాఖ అధికారుల పై కేసు నమోదు చేయాలి




## జైపూర్ ఏసిపికి బీజేపీ నేతల విన్నపం

జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.బుధవారం బిజెపి నాయకులతో కలిసి జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు.గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.అటవీశాఖ అధికారులు రైతుల భూముల్లో రావద్దని హెచ్చరించారనీ, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని ఏసిపిని ప్రశ్నించారు.దీనికి స్పందించిన ఏసిపి రెవెన్యూ అధికారుల నుండి భూమి రికార్డులు, అటవీశాఖ రికార్డులు తెప్పిస్తున్నామని అన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,సీనియర్ నాయకులు కేశవ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్, ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ వాల్యువేషన్‌లో భారీగా అవకతవకలు



- మంత్రి లోకేశ్ రాజీనామాకు పెద్దిరెడ్డి డిమాండ్
- కొడుకుతో రాజీరామా చేయించాలని సవాల్
- పుంగనూరులో వెన్నుపోటు దినం ర్యాలీలో పాల్గొన్న పెద్దిరెడ్డి

**చిత్తూరు ,నేటిధాత్రి:**
టెన్త్ వాల్యువేషన్, రీవాల్యువేషన్ అవకతవకలు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలను వారం రోజుల్లోనే విడుదల చేయాలని అధికారులపై ఒత్తిడి చేశారని, రీ వాల్యుయేషన్‌లో అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. గతంలో పరీక్షల విధానంలో చిన్న పొరపాట్లు జరిగాయని రామారావు పైన చంద్రబాబు నాయుడు ఒత్తిడి తెచ్చి గాలి ముద్దుకృష్ణమ నాయడును రాజీనామా చేయించారని, ఇప్పుడు నీ కొడుకు నారా లోకేష్‌ను రాజీనామా చేయమని చెబుతారా? అని పెద్దిరెడ్డి సవాల్ విసిరారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులపై అక్రమ కేసులు పెట్టారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో వెన్నుపోటు- దినం ర్యాలీలో పెద్దిరెడ్డి పాల్గొన్నారు. బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 'విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. పదవ తరగతి పరీక్ష ఫలితాలను వారం రోజుల్లోనే విడుదల చేయాలని అధికారులపై ఒత్తిడి చేశారు. పదవ తరగతి రీ వాల్యుయేషన్‌లో అవకతవకలు జరిగాయి. గతంలో పరీక్షల విధానంలో చిన్న పొర్పాట్లు- జరిగాయని రామారావు పైన చంద్రబాబు ఒత్తిడి తెచ్చి.. గాలి ముద్దుకృష్ణమ నాయుడును రాజీనామా చేయించారు. ఇప్పుడు నీ కొడుకును రాజీనామా చేయమని చెబుతారా?. ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి తలా ఒక హెలికాప్టర్, విమానం ఏర్పాటు- చేసుకుని.. ప్రతిరోజు హైదరాబాదు-విజయవాడకు చక్కర్లు కొడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. ప్రజలకు ఏమాత్రం మంచి చేయాలని ఆలోచన వీరికి లేదు. ప్రజలను వంచించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది అయ్యింది. మోసపు హామీలతో ప్రజలను కూటమి నాయకులు వెన్నుపోటు- పొడిచి నేటికి ఏడాది. ఈ ఏడాది కాలంలో లా అండ్ ఆర్డర్ దిగజారింది. 390 మంది హత్యకు గురయ్యారు. వైసీపీ నాయకులపై 2466 అక్రమ కేసులు బనాయించి 500 మందిని జైలుకు పంపారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి కుటు-ంబసభ్యులపై అక్రమ కేసులు పెట్టారు. ఎన్నడు లేని విధంగా ఐపీఎస్ అధికారులపై కూడా కేసులు పెడుతున్న పరిస్థితి నెలకొంది. ఇదంతా రెడ్ బుక్ రాజ్యాంగం ఆధారంగా నడుస్తుంది' అని పెద్దిరెడ్డి ఫైర్ అయ్యారు. అవినీతి విషయంలో ఇసుక, మద్యం, మైనింగ్ అంటూ అన్ని విధాలా దోచుకుం టున్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం కొనసాగించలేని పరిస్థితి ఉంది. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయో కూటమి నాయకులకు తెలియాలి. రాష్ట్రంలో వేల కోట్లు- అప్పులు చేస్తూ ఆ డబ్బులు ఎక్కడ ఖర్చు చేశారు అనేది కూడా చెప్పలేకపోతున్నారు. దావోస్ పర్యటనకి వెళ్ళి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఒక్క పైసా పెట్టుబడి అయినా తెచ్చారా?. కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు లేకపోగా.. దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు తొలగించారు. 2.60 లక్షల మంది వాలంటీ-ర్లకు 10 వేలు రూపాయలు జీతం పెంచుతాం అన్నారు. అధికారంలో వచ్చిన వారానికే వారి ఉద్యోగాలు తొలగిం చారు. ఇక ఉద్యోగులకు ఇచ్చిన హామీలకు అదే దుస్థితి. పీఆర్సీ, ఐఆర్, సీపీఎస్, మొదటి తారీకున జీతాలు ఏమయ్యాయని పెద్దిరెడ్డి ప్రశ్నించారు.

# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం



**తిరుపతి ,నేటిధాత్రి:**
కూటమి ప్రభుత్వం అధికర్మలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా.. ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా? అని ప్రశ్నించారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పక్కనపెట్టి.. సూపర్ స్కామ్‌లు చేస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారన్నారు. చంద్రబాబు వచ్చాక టీ-డీపీ నేతలకు పదవులు వచ్చాయని, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారని రోజా ఎద్దేవా చేశారు.
మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పార్టీ నేతలు 'వెన్నుపోటు- దినం' కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నగరిలో నిర్వహించిన వెన్నుపోటు- దినంలో ఆర్కే రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'సంవత్సరం అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా?. సూపర్ సిక్స్ పక్కనపెట్టి సూపర్ స్కామ్‌లు చేస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో కూటమి నేతలు రెచ్చిపోతున్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారు. మా నేతలపై కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టము. ప్యాకేజ్ ఇస్తే పిఠాపురంలో యువతిపై రేప్ జరిగినా పవన్ కల్యాణ్ గారికి అవసరం లేదు. ప్రజలను ఎదురుగా నిలుచని చంద్రబాబు వెన్నుపోటు- పొడిస్తే.. సైడ్ నుండి వెన్నుపోటు- పొడిచిన కన్నింగ్ కట్టప్పలు లోకేష్, పవన్. ప్రజలను కూటమి ప్రభుత్వం వెన్నుపోటు- పొడిచింది' అని మండిపడ్డారు. ఎన్నికల ముందు టీ-డీపీ నేతలు వచ్చేది బాబే, జాబు ఇచ్చేది బాబే అన్నారు. చంద్రబాబు వచ్చాక టీడీపీ నేతలకు పదవులు వచ్చాయి, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారు. సూపర్ సిక్స్ ఒక్క హామీ అమలు చేయలేదు. కూటమి నేతలు ఈవీఎంలను మ్యానెజ్ చేసి యాభై, అరవై వేల మెజారిటీ- తెచ్చుకున్నారు. అందరూ గాల్లో గెలిచిపోయిన గాలి గాళ్లే రాష్ట్రం మొత్తం ఉన్నారు. చంద్రబాబు అంటే వెన్నుపోటు-, వెన్నుపోటు- అంటే చంద్రబాబు. రాష్ట్రంలో ఉన్న అప్పులు మొత్తం తీర్చి ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ గారిది. విద్యా వ్యవస్థను నాశనం చేశారు. రైతుల ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని ఆర్కే రోజా చెప్పుకొచ్చారు.

# రెచ్చిపోయిన భూకబ్జాదారులు



- ఎస్సీల స్మశానవాటిక కబ్జా చేసిన వైనం!
- భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలి!
- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!
- జాతీయ రోడ్డుపై దళితుల ధర్నా!
- రెండు కిలోమీటర్ల మేర స్థంబించిన ట్రాఫిక్!
- న్యాయం చేస్తామన్న ఎస్సై హామీతో ధర్నా విరమణ!

**ఆత్మకూర్ (హనుమకొండ) ,నేటిధాత్రి:**
మండలంలోని నాగయ్య పల్లెలో కొంతమంది అగ్రకుల రెడ్డి కులస్తులు భూకబ్జాదారులుగా అవుతారమెత్తి రెచ్చిపోయారు.ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారు.సర్వే నెంబర్ 931లో దాదాపు రెండు ఎకరాల భూమిలో ఆది నుంచి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు.ఈ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన పోగుల మహేందర్ రెడ్డి,పోగుల బ్రహ్మయ్య,పోగుల కైలాసం,పోగుల సురేందర్ అను వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి సమాధులను తొలగించి స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేశారు.దీనిపై పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకాలను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు బాగాజీ రజనీకాంత్,జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య, మాదాసి కృష్ణ, మా దాసి సాంబయ్య, మాదాసి సుధాకర్, సంగి యాకయ్య, గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు, మాదాసి మల్లయ్య, మాదాసి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కోరలు చాస్తున్న కరోనా





**డెస్క్ , నేటిధాత్రి:**
ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి. 1. 8. 1, ఎల్ఎఫ్. 7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి.
గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్ధకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.



# భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

## దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.
కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# కేసీఆర్ పాలన నాటి అభివృద్ధి ఏదీ

## మాజీమంత్రి వేముల విమర్శలు




**నిజామబాద్,నేటిధాత్రి:**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్లలె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమిలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన అభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమని అన్నారు. నిత్యం కెసిఆర్‌ను తిట్టి పోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

- ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి
- పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన
- ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం
- 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా
- సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.
- 248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే
- పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు
- వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి ,నేటిధాత్రి:**
ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.
పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు.
ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగుతోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ. 5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ. 8.22 కోట్లు- వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ ఆండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్



ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# బాలు స్వరం వినని లోగిలి లేదేమో



**నెల్లూరు,నేటిధాత్రి:**
గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు- తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు.



- తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే
- జయంతి సందర్భంగా నివాళి

అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలుది ఓ ప్రత్యేక చరిత్ర.

# వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా? ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు.
చ నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే.
సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు.
ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది.
విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం.
ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే.
పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది.
బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు,శనగపప్పు కలిపి చేసే సర్వపిండి



కూడా ఈ కోవలోవే.
పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.
గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.
మజ్జిగ, పెరుగు, చల్లచారు కూడా ప్రొటీన్ అందించేవే.




# మధుమేహం ఉన్నవారికి అలర్ట్..

## వర్షాకాలంలో వచ్చే ఈ సమస్యతో పెద్ద ముప్పే..!

వర్షాకాలం వచ్చిందంటే వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు సమస్యల గురించి జాగ్రత్తలు తీసుకునేవారు ఎక్కువ. మరికొందరు ఆహారం, నీరు కలుషితం అవుతుందని వాటి నుండి ప్రమాదం రాకుండా జాగ్రత్త పడతారు. అయితే వర్షాకాలంలో చాలా ఎక్కువగా వచ్చే ఇన్ఫెక్షన్ ఒకటి ఉంది. అదే ఫుట్ ఫంగల్ ఇన్ఫెక్షన్. పాదాలు, కాలి వేళ్ల మధ్య ఇన్ఫెక్షన్ వచ్చి ఇది పుండుగా మారి చాలా ఇబ్బంది పెడుతుంది. ఇది సాధారణంగా మెడిసిన్ తీసుకుంటే తొందరగా తగ్గిపోతుంది. కానీ మధుమేహం ఉన్నవారికి మాత్రం ఇది చాలా పెద్ద ముప్పు తెచ్చిపెడుతుందని అంటున్నారు వైద్యులు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..
వర్షాకాలంలో రోడ్ల మీద నీరు నిలుస్తుంది. కొన్ని చోట్ల బురద కూడా ఉంటుంది. తప్పనిసరి పరిస్థితులలో వీటిలో నడవాల్సి వస్తుంది. దీని కారణంగా కాళ్ల మీద దద్దుర్లు వస్తాయి. కొందరికి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పాదల మీద చర్మం పొలుసులుగా మారడం, దుర్వాసన రావడం జరుగుతుంది. ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే గోళ్ల చుట్టూ వాపు వచ్చి మరింత ఇబ్బంది పెడుతుంది. దీనికి సకాలంలో వైద్యం చేయకపోతే మధుమేహ రోగులకు చాలా ముప్పు వాటిల్లుతుంది. మధుమేహ రోగులలో గాయాలు, ఇన్ఫెక్షన్లు ఏర్పడితే అవి నయం కావడానికి సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ సమయం పడుతుంది. మధుమేహం కారణంగా గాయానికి ఆక్సిజన్ సరఫరా చాలా నెమ్మదిగా జరుగుతుంది. దీని వల్ల ఎర్రరక్త కణాలు గాయం వరకు వేగంగా వెళ్లలేవు. దీని వల్ల గాయం మరింత పెద్దది కావడం, పుండుగా మారడం, గాయం జరిగిన ప్రాంతంలో ఇన్ఫెక్షన్ పెరిగి కొన్ని సార్లు ఆ ప్రాంతం కుళ్లిపోవడం జరుగుతుంది. ఇలా జరిగితే కాలి వేళ్లు, పాదాలు, కాలు ఇలా కుళ్లిపోయిన భాగాన్ని ఆపరేషన్ చేసి తీసేయాల్సి ఉంటుంది.

**జాగ్రత్తలు..**

కాళ్లు ఎక్కువసేపు నీటిలో ఉంచాల్సి వచ్చినా, వర్షం నీటిలో నడిచినా.. ఇంటికి వెళ్లిన తరువాత కాళ్లను శుభ్రంగా కడుక్కోవాలి. తరువాత పొడి బట్టతో తడి లేకుండా తుడుచుకోవాలి.
వర్షాకాలంలో గోళ్లలో పంగస్ పేరుకుపోతుంది. ఇది ఇన్ఫెక్షన్ కు కారణం అవుతుంది. అందుకే గోళ్లను కత్తిరించుకోవాలి.
షూస్, సాక్స్ లు ధరించేవారు వాటిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. వర్షం నీటిలో అవి తడిస్తే ఉతికి బాగా ఆరబెట్టుకోవాలి.
ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటం కోసం యాంటీ బ్యాక్టీరియల్ సోప్ లను కాళ్లు, చేతులు కడుక్కోవడానికి వాడాలి.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)



# ఆరోగ్యానికి యోగా!

ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్యూనిటీని బలోపేతం చేసుకోవాలంటే రోజూ యోగా చేయాల్సిందే! యోగాసనాలు ఒత్తిడి కలిగించే హార్మోన్లను నియంత్రించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయ్యేలా చేస్తాయి. రోజూ అరగంట యోగా చేస్తే ఆరోగ్యం మీ వెంటే ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచే కొన్ని యోగాసనాలు ఇవి...

**త్రికోణాసనం**

భుజాలు, ఛాతీ భాగం, కాళ్లు బలోపేతం అవుతాయి. శరీరం రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తొలగిపోతుంది. రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరగడానికి ఈ యోగాసనం చక్కగా ఉపయోగపడుతుంది. నిటారుగా నిలుచోవాలి. కాళ్లు కాస్త ఎడంగా పెట్టాలి. రెండు అడుగుల దూరం ఉండేలా చూసుకుంటే మరీ మంచిది. మెల్లగా శరీరాన్ని కుడివైపుకు వంచాలి. మోకాళ్లు వంచకూడదు. తరువాత కుడి చేయి నేల మీద ఆనించాలి. ఎడమ చేతిని నిటారుగా పైకి ఎత్తాలి. చూపు ఎడమ చేతి వైపే ఉండాలి. ఎంత సేపు వీలైతే అంతసేపు ఆ భంగిమలో ఉండాలి. తరువాత ఇంకోవైపు చేయాలి. రెండు, మూడుసార్లు ఈ ఆసనం వేయాలి.

**చక్రాసనం**

ఈ ఆసనం వల్ల ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. వెన్ను కండరాలు గట్టిపడతాయి. పొట్ట దగ్గర కొవ్వు కరిగిపోతుంది. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లను మలిచి పాదాలు నేలపై ఆనించి పెట్టాలి. చేతులను వెనక్కి తీసుకుని చెవుల పక్కన ఆనించాలి. చేతులపై, పాదాలపై బరువును మోస్తూ శరీరాన్ని పైకి లేపాలి. ఈ భంగిమలో బరువు మొత్తం అరచేతులపై, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనం ఎంతసేపు వీలైతే అంతసేపు చేయాలి. తిరిగి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

**ధనురాసనం**

ఈ ఆసనం వేయడం వల్ల రక్తసరఫరా మెరుగవుతుంది. కండరాలు బలోపేతం అవుతాయి. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. నెమ్మదిగా చేతులను వెనక్కి తీసుకోవాలి. కాళ్లను మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి లేపాలి. చేతులతో పాదాల దగ్గర పట్టుకోవాలి. గట్టిగా శ్వాసను పీల్చుతూ చేతులతో కాళ్లను లాగాలి. తలను, ఛాతీ భాగాన్ని వీలైనంత పైకి లేపాలి. ఈ ఆసనంలో శరీరం ధనస్సులా వంగాలి. ఆ భంగిమలో ఎంతసేపు వీలైతే అంత సేపు ఉండాలి. తరువాత నెమ్మదిగా సాధారణ స్థితికి రావాలి. ఈ ఆసనాన్ని రెండు, మూడుసార్లు చేయాలి.

**పశ్చిమోత్తాసనం**

పొట్ట దగ్గర కొవ్వు కరగడానికి ఈ ఆసనం ఉపయోగపడుతుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. వెన్నుకండరాలు బలోపేతం అవుతాయి. కాళ్లు చాపి, దగ్గరగా పెట్టి రిలాక్స్‌గా కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులు పైకెత్తి శ్వాసను గట్టిగా పీల్చి ముందుగా వంగాలి. మోకాళ్లు వంగకుండా చేతులతో కాలి వేళ్లను అందుకోవాలి. కాసేపు అదే భంగిమలో ఉండి తిరిగి యథాస్థానానికి చేరుకోవాలి.

**శలభాసనం**

ఈ ఆసనంతో బలహీనత, నిస్సత్తువ దూరమవుతాయి. ఒత్తిడి దూరమవుతుంది. శరీరం తేలికవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. నేలపై బోర్లా పడుకోవాలి. పొట్ట, ఛాతీ భాగం నేలను తాకుతూ ఉండాలి. కాళ్లు చాపి పెట్టుకోవాలి. మోకాళ్ల దగ్గర వంచకూడదు. తరువాత నెమ్మదిగా రెండు కాళ్లు పైకి లేపాలి. అదే సమయంలో తల భాగం పైకి లేపాలి. ఛాతీ భాగం ఎంత వీలైతే అంత పైకి లేపాలి. ఈ భంగిమలో కనీసం పది సెకన్ల పాటు ఉండాలి. నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

**బకాసనం**

తల, మెడ భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. శ్వాసక్రియ రేటు పెరుగుతుంది. వెన్ను బలోపేతం అవుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కాళ్లపై కూర్చుని రెండు చేతులు నేలపై ఆనించాలి. నెమ్మదిగా చేతులపై బరువును మోస్తూ, బ్యాలెన్స్‌ను నియంత్రించుకుంటూ కాళ్లు పైకి లేపాలి.ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు భంగిమలో ఉండాలి.

**విపరీత కరణి**

నరాల వ్యవస్థకు సాంత్వన చేకూరుతుంది. ఇమ్యూనిటీ బలోపేతం కావడానికి ఈ ఆసనం సహాయపడుతుంది. తలనొప్పి, ఒత్తిడి దూరమవుతాయి. వెల్లకిలా పడుకోవాలి. కాళ్లు రెండు నెమ్మదిగా పైకి లేపాలి. 90 డిగ్రీల కోణంలో ఉండేలా కాళ్లను పెట్టాలి. మోకాళ్లు వంగకూడదు. అరచేతులు నేలపై అనించి ఉండాలి. ఎంతసేపు వీలైతే అంత సేపు భంగిమలో ఉండి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి.

# ఈ 5 ట్రిక్స్ ఫాలో అయితే చాలు..
# వాకింగ్ లో ఎక్కువ కేలరీలు బర్న్ చేయవచ్చు..!



వాకింగ్ నేటి కాలపు అత్యుత్తమ వ్యాయామం అనడంలో అతిశయోక్తి లేదు. ఇది గుండె ఆరోగ్యం నుండి కీళ్లను బలంగా ఉంచడం వరకు ఎన్నో రకాలుగా ప్రయోజనాలు చేకూర్చుతుంది. ఈ కారణంగా ప్రతి రోజూ వాకింగ్ ను తమ విధిగా మార్చుకున్న వారు చాలా మందే ఉన్నారు. వీరిలో బరువు తగ్గాలనే కారణంతో వాకింగ్ చేసేవారు ఎక్కువ. వాకింగ్ ద్వారా కేలరీలు బర్న్ అయితే బరువు కూడా తగ్గుతారు. అయితే సాధారణంగా అందరూ చేసే వాకింగ్ లోనే 5 టిప్స్ ఫాలో అవ్వడం వల్ల సాధారణం కంటే ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. ఆ టిప్స్ ఏంటో తెలుసుకుంటే..

**వేగం..**

వాకింగ్ చేసేటప్పుడు వేగాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. చురుగ్గా నడవడం వల్ల గంటకు ఈజీగా 5 నుండి 6 కిలోమీటర్లు నడవచ్చు. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుంది. కండరాలకు పని పెడుతుంది. దీని వల్ల కేలరీలు బర్న్ కావడమే కాదు.. జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. రోజంతా శరీరం చురుగ్గా ఉండటంలో సహాయపడుతుంది. వాకింగ్ చేసేటప్పుడు చేతులను ముందుకు వెనక్కు స్వింగ్ చేయడం వల్ల మరింత మంచి ఫలితాలు ఉంటాయి.

**పొజిషన్..**

నడిచేటప్పుడు పొజిషన్ గమనించుకోవడం చాలా ముఖ్యం. శరీరాన్ని నిటారుగా ఉంచి ముందుకు చూస్తూ నడవాలి. భుజాలు, వీపు వంచేసి చేతులను వేలాడగదీస్తూ నడిస్తే ప్రయోజనం ఉండదు. ఇది కండరాల సామర్థ్యాన్ని మెరుగుపరచదు. అదే నిటారుగా నడిస్తే వీపు, భుజాలు మాత్రమే కాకుండా కాళ్లు, పాదాలు, చీలమండలు కూడా ఒక ఫర్ఫెక్ట్ మోడ్ లోకి వస్తాయి. ఇలా నడిస్తే శరీరంలో కేలరీలు బాగా ఖర్చు అవుతాయి.

**సాఫీగా వద్దు..**

నడిచేటప్పుడు సాఫీగా ఉన్న ప్రదేశంలో నడవకండి. దీనికి బదులు ఎత్తు, పల్లం ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకోండి. ఇది శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇస్తుంది. ఎత్తు ఉన్న ప్రాంతంలో నడిచేటప్పుడు కండరాలకు శ్రమ పెరుగుతుంది. కేలరీలు బాగా ఖర్చు అవుతాయి. పల్లం ఉన్న ప్రాంతాలకు రాగానే కండరాలకు పని తగ్గుతుంది. అవి కొద్దిసేపు రిలాక్స్ అవుతాయి. అదే విధంగా శరీరం బాగా బ్యాలెన్స్ గా మారుతుంది.

**టెక్నాలజీ...**

టెక్నాలజీని ఆరోగ్యపరమైన విషయాల కోసం వాడుకోవాలి. ఇప్పట్లో ప్రతి స్మార్ట్ ఫోన్, స్మార్ట్ వాచ్ లో వాకింగ్ స్టెప్ కౌంట్ ఉంటుంది. చాలా రకాల ఫిట్ నెస్ యాప్ లు కూడా ఉన్నాయి. గూగుల్ ఫిట్ లాంటి ట్రాకింగ్ చిట్కాలు ఫాలో అవ్వాలి. హార్ట్ పాయింట్స్ ను గమనించుకోవాలి. రోజూ ఎన్ని అడుగులు వేయాలో.. ఎంత సమయంలో గోల్ ను చేరుకుంటున్నారో, ఎన్ని కేలరీలు ఖర్చు అవుతున్నాయో వీటిలో చూసుకోవచ్చు. ఇది ఆరోగ్యం మెరుగ్గా ఉంచుకోవడంలో సహాయపడుతుంది.

**హైడ్రేట్..**


వాకింగ్ చేసే వారు హైడ్రేట్ గా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. వాకింగ్ కు కొన్ని నిమిషాల ముందు నీరు, కొబ్బరి నీరు, గ్లూకోజ్ వాటర్ వంటివి పుష్కలంగా తాగాలి. ఒక్కరే దూరంగా వాకింగ్ వెళ్తుంటే మీ వెంట ఒక చిన్న సిప్పర్ బాటిల్, అందులో నీళ్లు లేదా నిమ్మరసం నీళ్లు వంటివి ఉంచుకోవాలి. వాకింగ్ మధ్యలో అలసటగా అనిపిస్తే చిన్న బ్రేక్ తీసుకుని నీటిని తాగి మళ్లీ కొనసాగించవచ్చు. ఇది కేలరీలు బర్న్ చేయడానికి మరింత గొప్పగా సహాయపడుతుంది.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# టమోటా జ్యూస్‌తో చెడు కొలెస్ట్రాల్‌కు చెక్.. మనో ఉల్లాసం కూడా..!



ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితం ఉరుకులు పరుగులే.. దీంతో రోజువారీ జీవనశైలిలోనూ, ఆహార అలవాట్లలోనూ మార్పులతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సమస్యల్లో కొలెస్ట్రాల్ ఒకటి. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల హృద్రోగ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గుండెపోటు రావడం గానీ, రక్తనాళం లోపల కొలెస్ట్రాల్ పెరగడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు రక్త ప్రసరణ మందగిస్తుంది. దీంతోపాటు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోవడంతో కండ్లు, చర్మంతోపాటు ఇతర అవయవాలు దెబ్బ తినవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రతి ఒక్కరూ కొలెస్ట్రాల్ ను అదుపులో పెట్టుకోవడం చాలా అవసరం అని వైద్యులు అంటున్నారు. కొలెస్ట్రాల్ నియంత్రణకు రోజువారీగా వ్యాయామం చేయడంతోపాటు మంచి ఆహారం కూడా తీసుకోవాలి.
ఇప్పుడు 30 ఏండ్లలోపు యువత కూడా గుండె పోటు సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల చాతిలో నొప్పి వస్తూ ఉంటుంది. ఇది ఊబకాయానికి.. అటుపై గుండెపోటుకు దారి తీస్తుంది. ఇటువంటి పరిస్థితులను అధిగమించడానికి ఈ జ్యూస్ చక్కని పరిష్కార మార్గం అని అంటున్నారు. శరీరంలో పెరిగిపోతున్న చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి టమోటాలు చాలా బాగా ఉపకరిస్తాయని చెబుతున్నారు. టమోటాల్లో ఏ విటమిన్, కాల్షియం, గామ్మా ఎమైనోబుట్రియాక్ యాసిడ్ వంటి మినరల్స్ ఉంటాయి. టమోటాల్లో ఉండే నీరు, మినరల్స్ వల్ల.. టమోటాలతో తయారు చేసిన జ్యూజ్ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపు చేయొచ్చు. హృద్రోగ సమస్యలు నివారించడంతోపాటు మానసికంగా ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్యం మెరుగవుతుందని వైద్య నిపుణులు అంటున్నారు. రోజూ ఒక కప్పు టమోటా రసం తాగితే శరీరంలో పది శాతం కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయొచ్చు. టమోటాలోని యాంటీ యాక్సిడెంట్ 'లైకోపిన్'.. కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేయడంలో బాగా ఉపకరిస్తుందని ఓ అధ్యయనంలో తేలింది. ఒక రోజు 25 మి.గ్రా కంటే ఎక్కువ లైకోఫిన్ తీసుకుంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ కూడా పెరుగుతుందని ఆ అధ్యయనం సారాంశం. కొన్ని టమోటాలు, నీటిని కలిపి మిక్స్ చేసి తాగాలి. అందులో ఉప్పు గానీ, చక్కెర గానీ కలుపకుండా తాగాలి. టమోటా సూప్ చేసుకుని తాగితే చాలా మంచిదని వైద్య నిపుణులు అంటున్నారు.

# చిన్న వయసులోనే పెద్ద వారిలా కనబడుతున్నారా?
# ఈ నాలుగు అలవాట్లే కొంప ముంచుతున్నాయ్..!



వయసు కాలంతో పాటూ పెరుగుతూ ఉంటుంది. దీని వల్లే ఎలాంటి వారు అయినా వృద్ధాప్యాన్ని తప్పించుకోలేరు. కానీ కొందరు ఆహారం, జీవనశైలి జాగ్రత్తలు తీసుకుంటూ వయసు పెరిగినా సరే కుర్రాళ్లలా ఉత్సాహంగా , ఆరోగ్యంగా ఉంటారు. ఒకసారి పెద్దవాళ్లను గమనిస్తే అన్ని పనులు చేసుకుంటూ చురుగ్గా ఉంటారు. ఎంత దూరం అయినా ఆయాసపడకుండా చలాకీగా నడుస్తుంటారు. కానీ ఇప్పటి తరం వాళ్లు మాత్రం 30,40 ఏళ్లకే చాలా వయసైపోయినట్టు ఫీలవుతుంటారు. ఏ పనినీ చురుగ్గా చెయ్యలేరు. పైపెచ్చు కాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, అలసటతో పాటూ చాలా అనారోగ్య సమస్యల గురించి ప్రస్తావిస్తుంటారు. అయితే ఈ సమస్యలకు రోజువారీ జీవితంలో ఉన్న 4 అలవాట్లే కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**ఆహారం..**

చర్మం ముడుతలు పడటం, జుట్టు బూడిద రంగులోకి మారడం, శరీరంలో శక్తి తగ్గినట్టు ఉండటం వృద్ధాప్యం లక్షణాలు. ఇవి ఇప్పట్లో 30,40 ఏళ్ల మధ్య ఉన్నవారిలో కూడా కనిపిస్తున్నాయి. తీసుకునే ఆహారం చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోడం వల్ల శరీరం లోపలి కణాల జీవితం చాలా తొందరగా ముగుస్తుంది. ఇది మాత్రమే కాకుండా అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి సమస్యలు కూడా వస్తాయి.
అందుకే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. సమతుల్య ఆహారం, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకుంటే ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండవచ్చు.

**అలవాట్లు..**

చాలమందికి ధూమపానం, మద్యపానం అలవాట్లు ఉంటాయి. వీటిని నేటి తరం వారు ఫ్యాషన్ లో భాగం చేశారు. ధూమపానం చర్మాన్ని దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. మద్యపానం కాలేయానికి హాని కలిగిస్తుంది. ఇలాంటి వారి చర్మం, శారీరక స్థితి సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ వయసు ఉన్నట్టు కనిపిస్తుంది.

**శారీరక శ్రమ..**

ఎక్కువసేపు కూర్చోవడం, ఎక్కువగా కూర్చుని చేసే వల్ల దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయి. మానసికంగా అలసిపోయేవారి శరీరం తొందరగా వృద్ధాప్యానికి లోనవుతుంది. ఇది ఊబకాయం, గుండెజబ్బులు, మానసిక అనారోగ్యం ప్రమాదాన్ని పెంచుతుంది.
క్రమం తప్పకుండా రోజూ అరగంట నుండి గంట సేపు వ్యాయామం చేస్తుండాలి. నడక, సైక్లింగ్,యోగా వంటివి భాగం చేసుకోవాలి.

**ఒత్తిడి..**

నేటికాలం వారు ఎక్కువగా ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్నారు. దీనివల్ల ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ విడుదల అవుతుంది. ఇది ఇతర వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.
ఒత్తిడి హార్మోన్ ను నియంత్రించాలంటే ధ్యానం,యోగా చక్కని పరిష్కారాలు. అలాగే రోజులో వీలైనంత ప్రశాంతంగా, నవ్వుతూ ఉండటానికి ప్రయత్నించాలి. ఇది వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది.
(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు

# మా పోరాటం ఆగదు

ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత





- రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు
- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు

హైదరాబాద్ నేటిధాత్రి:

రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే



పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## విద్యుత్ శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి

- విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తన
- గుల్జార్ హౌజ్ మృతుల కుటుంబం పట్ల దురుసుతనం
- చర్యలు తీసుకోవాలంటూ సీఎంకు రాజాసింగ్ లేఖ

హైదరాబాద్ ,నేటిధాత్రి:

గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు. ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి ...2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ యంత్రాంగానికి చెడ్డపేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోడీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోడీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోడీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోడీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయా బలగాలకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఒక స్పష్టత ఏర్పడిందన్నారు. అయితే ఈ తరహా నిర్ణయం గతంలో ఎన్నడూ తీసుకోలేదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో.. ప్రధాని మోడీ పక్కా స్పష్టతతో ఉన్నారన్నారు. అంతేకాకుండా.. ఈ దాడుల సమయంలో పౌరులకు ఎటు-వంటి హానీ జరగకూడదన్నది ఆయన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక పాకిస్థాన్ అణుబాంబుల పేరుతో భయపెట్టే ప్రయత్నం చేసినా.. ప్రధాని భయపడలేదన్నారు మంత్రి జితేంద్ర సింగ్. ప్రధాని మోడీ వ్యక్తిగతంగా కానీ.. దేశ భద్రత పరంగా కానీ.. ఎలాంటి భయాందోళనకు గురికాలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఖచ్చితమైన టార్గెట్‌తో.. సంయమనంతో చేసిందని స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం ఉగ్రవాద స్థావరాలు, వాటి మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చేసుకుందే కానీ.. పౌరులు, ఆ దేశ సైనికులను టార్గెట్‌గా చేసుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడి చేసి.. పౌరులతోపాటు- సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని వివరించారు. దీంతో భారత్ ప్రతీకార చర్యలకు దిగిందని.. పాకిస్థాన్‌లోని కీలకమైన సైనిక స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు.



## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం



హైదరాబాద్ ,నేటిధాత్రి:

తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు-చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన



జోగులాంబ గద్వాల ,నేటిధాత్రి:

ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజలపై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

చిట్యాల, నేటిధాత్రి :

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో సాగు చేసుకునే ప్రతీ ఒక్క రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులిఅన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం లిచల్లగరిగ గగ్రామంలో తహసీల్దార్‌అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో భూపాలపల్లి ఆర్డీవో రవి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో భూమికి పట్టాలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఇచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో రెవన్యూ అవగాహన సదస్సు




పరకాల నేటిధాత్రి

హన్మకొండ జిల్లా పరకాల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.గ్రామంలోని పలువురు రైతులు భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సు ఫారంలో వివరాలు పొందుపరిచి తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని భూముల సమస్యతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం ఫారంలో వివరాలు నిశితంగా పరిశీలించి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999